/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
సోమవారం
06-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 278
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, సోమవారం, తిథి. నవమి తె.03.18 వరకు, నక్షత్రం: ఆశ్లేష, మ:01.22 వరకు, వర్జ్యం: ఉ.02.53-04.41 వరకు, దుర్ముహూర్తం: మ.12.22-01.07 వరకు, రాహుకాలం: సా.07.45-09.09 వరకు

## ఆ వివాదమే కారణమా?

**అంశాలను తప్పుగా అర్థం చేసుకున్నారు**

**ఆత్మకథపై ఇస్రో ఛైర్మన్ సంచలన నిర్ణయం..**



**బెంగళూరు, నవంబర్ 5 :** ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ 'ఎస్ సోమనాథ్' 'నిలవు కుడిచ సింహగల్' (వెన్నెల తాగిన సింహాలు) పేరుతో మలయాళంలో తన ఆత్మకథను రాసారు. తన జీవితంలో ఎదుర్కొన్న ఎన్నో సమస్యలను యువతరానికి అందించి వారిలో స్ఫూర్తి నింపడానికి ఈ పుస్తకం రాసారు. ప్రచురణకు సిద్ధమైన ఈ పుస్తకం ఇప్పుడు నిలిచిపోయింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ..మిగతా 2లో



# తుమ్మ ముళ్లు కావాలా పువ్వాడ పూలు

ఖమ్మం జిల్లాకే చెందిన కవి రావెళ్ల వెంకట్రామారావు తెలంగాణ రాకముందు 70, 80 ఏళ్ల క్రితం 'నా తల్లి తెలంగాణరా.. వెలలేని నందనోద్యానమ్మురా' అని పాట రాశారు. ఇవాళ ఖమ్మం పట్టణం చూసి గర్వపడుతున్నా. ఒకప్పుడు మన గోళ్లపాడు చానల్ ఎట్లుండే..? ఎంత మురికిగా ఉండే..? మన లకారం చెరువు ఒకప్పుడు ఎంత వికారంగా ఉందో, ఇప్పుడు ఎంత సుందరంగా తయారైందో మీరు ఆలోచించాలి..

- సీఎం కేసీఆర్

**విచక్షణతో ఆలోచించి ఓటేయండి**

**ఖమ్మం పట్టణం చూసి గర్వపడుతున్నా...**

**రాబోయేది ప్రాంతీయ పార్టీల యుగం**

**ఖమ్మం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**

**తుమ్మల, పొంగులేటిపై విసుర్లు**

**కొత్తగూడెం, ఖమ్మంలో ప్రజాఆశీర్వాద సభలు**

**ఖమ్మం, నవంబర్ 5 (మనం బ్యూరో):**

తుమ్మ ముళ్ల కావాలో, పువ్వాడ పూలు కావాలో ఖమ్మం ప్రజలు తేల్చుకోవాలని సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం పట్టణాన్ని చూసి గర్వపడుతున్నానని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఖమ్మంలోని డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ..మిగతా 2లో

## చేతగాని కాంగ్రెస్ వల్లనే



వివరాలు.. 7లో

**సింగరేణిలో కేంద్రానికి వాటా**

**'సింగరేణి' తెలంగాణ ఆస్తి**

**దేశంలో ప్రజలు పరిణితి చెందాలి**

**నేనే వనమాను పోటీలో ఉండమని చెప్పా**

**కొత్తగూడెం సభలో గులాబీ దళపతి కేసీఆర్**



## బీజేపీ విజయం సాధిస్తుంది

**ప్రధాని కావాలనే కలలు కనడం మానేయాలి**

**కులగణనలో ముస్లింలు, యాదవుల జనాభాను ఉద్దేశపూర్వకంగా పెంచారు**

**హోంమంత్రి అమిత్ షా**

**పాట్నా, నవంబర్ 5 :** కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీహార్ సీఎం నితీష్ కుమార్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో జరిగిన కులగణనలో ఉద్దేశపూర్వకంగా ముస్లింలు, యాదవుల జనాభాను పెంచారని, బుజ్జగింపు రాజకీయాలకు ..మిగతా 2లో



## బీజేపీ ఉంటే భరోసా

**బీజేపీ ఉంటే వికాసం..**
**బీజేపీ ఉంటే భవిష్యత్తు**

**పిఎం గరీబ్ యోజనను మరో అయిదేళ్లు పొడిగింపు**

**కొడుకుల కోసం కొట్లాడుకుంటున్న కాంగ్రెస్ నేతలు: ప్రధాని**

**సియోని, నవంబర్ 5 :** మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో ఆ పార్టీకి చెందిన ఇద్దరు సీనియర్ నాయకులు తమ కుమారులను నాయకులుగా చేయడం కోసం రాష్ట్రంలో పార్టీని హస్తగతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. శివ్‌పురిలో స్థానిక నాయకుడికి టికెట్ నిరాకరనించిందుకు మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్‌బట్టలను చించేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్నాథ్ పిలుపునిస్తున్నట్లున్న వీడియో ఒకటి ఇటీవల వైరల్ ..మిగతా 2లో



## తగ్గని వాయు కాలుష్యం..

**పాఠశాలలకు సెలవులు పొడిగింపు**

**ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ**

**స్విస్ ఐక్యూ ఎయిర్ నివేదిక విడుదల**

**న్యూఢిల్లీ, నవంబర్ 5 :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రంగా పెరగడంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాథమిక పాఠశాలలకు సెలవులను మరో ఐదు రోజులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. గతంలో నవంబర్ 5 ..మిగతా 2లో

# ఈ ఎన్నికల్లో దొరలు కాదు.. ప్రజలు గెలవాలి



**సంపదను బీఆర్ఎస్ దోపిడీ చేసినందునే**

**ప్రజల జీవితాల్లో వెలుగు రాలేదు**

**బీఆర్ఎస్‌లాగా ప్రజలు మోసం చేయడం కాంగ్రెస్‌కు తెలియదు : మల్లు భట్టి**

**ఖమ్మం, నవంబర్ 5 (మనం బ్యూరో):** రాష్ట్ర సంపదను దోపిడీ చేసిన దొరలు కాకుండా ఈ ఎన్నికల్లో ప్రజలు గెలవాలని సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజల ప్రభుత్వం అంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. అధికారంలోకి రావడానికి మాయమాటలు చెప్పి, అనేక వాగ్దానాలు చేసిన కేసీఆర్, ఆయన కుటుంబం, బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజల సంపదను దోపిడీ ..మిగతా 2లో

# కేసీఆర్... మేడిగడ్డకు వచ్చే దమ్ముందా?

**ఇరిగేషన్ నిపుణులను తీసుకొస్తా... వాస్తవాలు తేల్చుదాం.. రండి**

**మేడిగడ్డపై కేసీఆర్ నోరెందుకు మెదపడం లేదు?**

**బీజేపీ అధికారంలోకి రాగానే కేసీఆర్ ఆస్తులను జప్తు చేస్తాం**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**



**కరీంనగర్, నవంబర్ 5 (మనం బ్యూరో):** మేడిగడ్డపై ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి కెసిఆర్ నోరెందుకు మెదపడం లేదు.. ఆయనకు మేడిగడ్డకు వచ్చే దమ్ముందా..? ఇరిగేషన్ నిపుణులను తీసుకువస్తా.. వాస్తవాలేంటో తేల్చుకుందాం రండి.. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేసీఆర్ కుటుంబ ఆస్తులు జప్తు చేస్తాం.. కమీషన్ల పేరుతో దోచుకున్న సొమ్మునంతా వసూలు చేస్తాం.. మేడిగడ్డ పిల్లర్లు కుంగిన విషయంపై వాస్తవ ..మిగతా 2లో



## తమిళనాడులో భారీ వర్షాలు

**లోతట్టు ప్రాంతాలు జలమయం**

**స్కూళ్లకు సెలవు**

**చెన్నై, నవంబర్ 5 :** తమిళనాడును భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. చెన్నైతోపాటు నాగపట్నం, మదురై, ట్యుటికోరన్‌లో వర్షాలు ఏకధాటిగా కురుస్తున్నాయి. చెన్నైలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి రోడ్లపై పడటంతో, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షాలకు చెన్నైలోనూ, మదురైలోనూ స్కూళ్ళకు సెలవు ప్రకటించారు. ఈనెల ఏడవ తేదీ వరకూ ఇలాగే వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. తమిళనాడులో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.



## తెలంగాణలో కాంగ్రెస్ సానుకూల పవనాలు

**బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి**

**కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి**

**ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**చింతలపాలెం/మేళ్ళచెర్వు, నవంబర్ 5, (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి అక్రమాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం చింతలపాలెం మండలం మల్లారెడ్డిగూడెం, మేళ్ళచెర్వు మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ బూత్‌స్థాయి ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాల వల్లనే తెలంగాణలో కాంగ్రెస్‌కు సానుకూల పవనాలు వీస్తున్నాయని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని ..మిగతా 2లో

## కొడంగల్‌తో పాటు తెలంగాణలో కూడా గెలుద్దాం

**కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు రేవంత్ పిలుపు**

**రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు: రేవంత్ రెడ్డి**




వివరాలు.. 2లో

## తెలంగాణలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యం

**ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రతి గుండె పరితపిస్తోంది...**

**తెలంగాణలో అరాచక పాలన అంతానికి సమయం ఆసన్నమైంది**

**బూత్ కమిటీ సమావేశంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**




వివరాలు.. 7లో

## కేసీఆర్ మళ్ళీ గెలిస్తే చిప్ప చేతికే

**తెలంగాణను నాశనం చేసి గుండు కొరిగిర్రు**

**నిరంకుశ పాలనను అంతమొందించాలి**

**ధరణిలో రోజుకో డ్రామా**

**ఉద్యమకారుడు పొన్నంను గెలిపిద్దాం**

**ఇష్టానుసారంగా ప్రాజెక్టుల డిజైన్**

**కోట్లతో కట్టిన కాళేశ్వరం పనికి రాదు**

**తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం**

వివరాలు.. 2లో



### మంచిమాట

సుఖాలను ఇచ్చే డబ్బు
అప్పుగానైనా దొరుకుతుంది,
కానీ ఆనందాలను పంచే
మనశ్శాంతి మాత్రం నచ్చినట్టు
నిజాయితీగా ఉంటేనే
దొరుకుతుంది.
అప్పుగా కూడా సంపాదించలేని
విలువైన సంపద మనశ్శాంతి.

శుభోదయం

## బీజేపీ విజయం సాధిస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

పాల్పడుతున్నారని ఆరోపించారు. బీహార్ రాష్ట్రంలోని ముజఫర్‌పూర్ జిల్లాలో జరిగిన ర్యాలీలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. నితీష్ కుమార్, బీజేపీ మిత్రపక్షంగా ఉన్న సమయంలోనే రాష్ట్రంలో కులగణన నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్రమోడీని విమర్శించడమే జేడీయూ, ఆర్జేడీ పార్టీలు పనిగా పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. నితీష్ కుమార్ ప్రధాని కావాలనే కలలు కనడం మానేయాలని, ఇండియా కూటమి కనీసం నితీష్ కుమార్ని కన్వీనర్‌గా కూడా చేయలేదని అన్నారు. బీహార్ రాష్ట్రంలో గుండా రాజ్‌కి జేడీయూ నేత, సీఎం నితీష్ కుమారే కారణమని ఆరోపించారు. ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్‌ని టార్గెట్ చేస్తూ.. జమ్మూ కాశ్మీర్ నుంచి ఆర్టికల్ 370ని తొలగించడానికి ఆర్జేడీ, జేడీయూలు మద్దతు ఇవ్వలేదని, ఆర్టికల్ 370ని తొలగిస్తే రక్తం ఏరులై పారుతుందని లాలూ అన్నారని, అయితే రక్తం పారడం వదిలేయండి, కనీసం అక్కడ గులకరాళ్లు వేసే ధైర్యం కూడా ఎవరూ చేయడం లేదని అమిత్ షా అన్నారు. నితీష్ కుమార్ ప్రధాని కావాలని కలలు కంటున్నాడని, లాలూ తన కొడుకుని సీఎం చేయాలని అనుకుంటున్నారని, వీరిద్దరు కూడా కుటుంబ దుకాణాల్ని నడుపుతున్నారంటూ దుయ్యబట్టారు. 'నితీష్ బాబు ప్రధానిని వదిలేయండి, ఇండియా కూటమి మిమ్మల్ని కన్వీనర్‌గా కూడా చేయలేదు, చమురు, నీరు ఎప్పుడూ కలవవు, అవి వేరుగానే ఉంటాయి.' అని అమిత్ షా అన్నారు. వచ్చే లోకసభ ఎన్నికల్లో బీహార్‌లోని 40 స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తుందని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలపై బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ మండిపడ్డారు. కులగణనలో యాదవులు, ముస్లింల జనాభా పెరిగిందని, ఇతర వర్గాల జనాభా తగ్గిందని అన్నారు, సర్వే తప్పు అయితే దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించండి అంటూ సవాల్ విసిరారు. మీరు ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు.

## తగ్గని వాయు కాలుష్యం..

(మొదటిపేజీ తరువాయి)

వరకు ఇచ్చిన సెలవులను తాజాగా నవంబర్ 10వ తేదీ వరకు పొడిగించింది. ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు భౌతికంగా లేదా ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించుకోవచ్చని తెలిపింది. ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరాల్లో ఢిల్లీ అగ్రస్థానంలో నిలిచింది. కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీతోపాటు కోల్‌కతా, ముంబై నగరాలు టాప్ 5లో ఉన్నాయి. ఈమేరకు స్విస్ ఐక్యూ ఎయిర్ నివేదికను విడుదల చేసింది. ఆదివారం ఉదయం 7.30 గంటలకు వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 483గా ఉంది. దీంతో ఐక్యూ ఎయిర్ జాబితాలో ఢిల్లీ మొదటిస్థానంలో ఉంది. ఇక 371 పాయింట్లతో పాకిస్థాన్‌లోని లాహోర్ రెండో స్థానంలో ఉండగా, కోల్‌కతా(206). బంగ్లాదేశ్ రాజధాని ఢాకా(189), పాకిస్థాన్‌లోని కరాచీ(162), తర్వాతి స్థానంలో ఉన్నాయి. ఇక 162 పాయింట్లతో ముంబై ఆరోస్థానంలో ఉండగా, చైనాలోని షెన్యాంగ్(159). హాంగ్జౌ(159), కువైట్ సిటీ(155), చైనాలోని వుహాన్ (152), టాప్ టెన్‌లో నిలిచాయి. ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత ఏక్యూ 550కి చేరుకోవడంతో 2కోట్ల మంది ప్రజలు కంటి, గొంతు సమస్యలతో బాధపడుతున్నారు.

## బీజేపీ ఉంటే భరోసా

(మొదటిపేజీ తరువాయి)

అయింది. దీంతో అభ్యర్థుల ఎంపికలో పార్టీలో విభేదాలు తలెత్తాయనే ఊహాగానాలు మొదయ్యాయి. అయితే ఆ తర్వాత మాజీ ముఖ్యమంత్రులయిన ఈ ఇద్దరు నాయకులు ఈ ఉదంతాన్ని తేలిగ్గా కొట్టి నారేయడమే కాకుండా కలిసి ప్రచారం చేస్తూ ఉండడం గమనార్హం. కాగా ఈ నెల 17న అసెంబ్లీ ఎన్నిలకు జరగనున్న రాష్ట్రంలో ప్రచారంలో భాగంగా సియోని జిల్లాలో ఆదివారం జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక 50, 60 ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ గిరిజనుల సంక్షేమం కోసం ఏమీ చేయలేదని దుయ్యబట్టారు. పిఎం గరీబ్ యోజన'ను మరో అయిదేళ్లు పొడిగించనున్నట్లు కూడా మోడీ చెప్పారు. డిసెంబర్‌తో ఈ పథకం పూర్తి కావలసి ఉన్నప్పటికీ పేదప్రజల బాధ తనకు బాగా తెలిసినందున డిసెంబర్ తర్వాత కూడా మరో అయిదేళ్ల పాటు ఉచిత రేషన్ గ్యారంటీ ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు.. కొవిడ్ సంక్షోభ సమయంలో అన్నీ మూతపడినప్పుడు పేద ప్రజలు తమ పిల్లలకు ఎలా హారం అందించగలరనే విషయమే తనను ఎక్కువగా బాధించిందని, అప్పుడే ఎట్టి పరిస్థితుల్లోనైనా ఈ దేశ ప్రజలను ఆదుకోవడానికి పోరాటంచేయాలని నిర్ణయించుకున్నాని, ఆ నిర్ణయం ఫలితంగానే 80కోట్ల మంది పేదప్రజలకు ఉచిత రేషన్ అందించి కటిక పేదరికంలో ఉన్నవారిని కూడా ఆకలి బాధనుంచి ఆదుకున్నామని ప్రధాని చెప్పారు. 2014కు ముందు కాంగ్రెస్ ప్రతి కుంభకోణం లక్షల కోట్లలో ఉండేదని, ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో స్కాములే లేవని చెప్పారు. పేద ప్రజల హక్కులను కాపాడేందుకు దాచిన సొమ్మును పేద ప్రజల రేషన్‌కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. బీజేపీ గెలవబోతోందన్న గ్యారంటీ ప్రజలు ఇస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు. రాజకీయాల్లో ఒక గ్యాంగ్ ఉంటుందని, ఏవో కొన్ని అంచనాలతో, ఒక నిశ్చితాభిప్రాయంతో అయిదు, పది మందిని ప్రశ్నిస్తుంటుందని, లాంటి గ్యాంగులు ఇక్కడికి వచ్చి చూస్తే గెలుపు ఎవరిని వరించబోతుందో అర్థమవుతుందని ప్రతిపక్ష నేతలనుద్దేశించి మోడీ అన్నారు. 30 ఏళ్ల తర్వాత ఒక ప్రధాని ఇక్కడికి వచ్చారని మా పార్టీ ఎంపి ఒకరు నాతోఅన్నారని, ఆదృష్టం తనకు దక్కిందని ప్రధాని అన్నారు. దేశంలో మొట్టమొదటి సారి అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక గిరిజనుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశామని మోడీ చెప్పారు. మధ్యప్రదేశ్లో సుపరిపాలన, అభివృద్ధి కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ ఉంటే భరోసా ఉంటుందని, బీజేపీ ఉంటే వికాసం ఉంటుందని, బీజేపీ ఉంటే భవిష్యత్తు బాగుంటుందని ప్రజలు అనుకుంటున్నారని ప్రధాని అన్నారు.

## ఆ వివాదమే కారణమా?

(మొదటిపేజీ తరువాయి)

ఈ కథనంలో తెలుసుకుందాం. సోమనాథ్ ఆత్మకథలో ఇస్రో మాజీ చీఫ్ కె.శివన్‌పై కొన్ని విమర్శలు చేశారంటూ ప్రచారం జరుగుతోంది. తాను ఇస్రో చైర్మన్ పదవిని చేపట్టకుండా అడ్డుకునేందుకు శివన్ ప్రయత్నించారని సోమనాథ్ తన పుస్తకంలో ఆరోపించినట్టు తెరపైకి రావడంతో సోమనాథ్ స్పందించారు. పుస్తకంలో పేర్కొన్న అంశాలను తప్పుగా అర్థం చేసుకున్నారని, శివన్ తన ఎదుగుదలను అడ్డుకున్నట్లు ఎక్కడా ప్రస్తావించలేదని వెల్లడించారు. స్పేస్ కమిషన్ సభ్యుడిగా ఎంపికైతే ఇస్రో చైర్మన్ పదవి వస్తుందని అందరూ అనుకుంటారు. కానీ ఆ సమయంలో మరో డైరెక్టర్‌ను నియమిస్తే అలాంటి అవకాశాలు తగ్గుతాయని మాత్రమే పుస్తకంలో పేర్కొన్నట్లు సమాచారం. పుస్తకం ఇంకా అధికారికంగా విడుదల కాలేదు. నా పబ్లిషర్ కొన్ని కాపీలను విడుదల చేసి ఉండవచ్చు.. కానీ ఈ వివాదం తర్వాత, ప్రచురణను నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. తాను రాసిన పుస్తకం విమర్శనాస్త్రం కాదని, జీవితంలో సమస్యలను అధిగమించి తమ కలలను సాధించాలనుకునే వ్యక్తులకు స్ఫూర్తిదాయకమైన కథ అని ఇస్రో చైర్మన్ వెల్లడించారు.



(మొదటిపేజీ తరువాయి)

# తుమ్మ ముళ్లు పువ్వాడ పూలు కావాలా

కేసీఆర్ ప్రసంగించారు. 'నేకొక్కటే మనవి చేస్తున్నా. ఖమ్మం చాలా చైతన్యవంతమైన ప్రాంతం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయింది. అయినా దేశంలో ఇంకా ప్రజాస్వామ్య పరిణతి రాలేదు. అందుకే పరిణితి రావాలంటే యువత ఓటు వేసేటప్పుడు విచక్షణతో ఆలోచించి ఓటేయాలని కోరారు. అభ్యర్థుల గుణగణాలను పరిశీలించాలి. ఆ అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీలను చూడాలి. ఏ పార్టీ అధికారంలో ఉంటే బాగుంటది..? ఆ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసింది..? అనేది ఆలోచించి ఓటేయాలని కోరారు.

**ఖమ్మం అభివృద్ధి చూసి గర్వంగా ఉంది..**

ఖమ్మం జిల్లాకే చెందిన కవి రావెళ్ల వెంకట్రామారావు తెలంగాణ రాకముందు 70, 80 ఏళ్ల క్రితం 'నా తల్లి తెలంగాణరా.. వెలలేని నందనోద్యానమ్మురా' అని పాట రాశారు. ఇవాళ ఖమ్మం పట్టణం చూసి గర్వపడుతున్నా. ఒకప్పుడు మన గోళ్లపాడు చానల్ ఎట్లుండే..? ఎంత మురికిగా ఉండే..? మన లకారం చెరువు ఒకప్పుడు ఎంత వికారంగా ఉందో, ఇప్పుడు ఎంత సుందరంగా తయారైందో మీరు ఆలోచించాలి. ఖమ్మంలో వైకుంఠ ధామాలు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అద్భుతంగా ఉన్నాయి. ఒకప్పుడు ఖమ్మం అంటే ఇరుకు సందులు, మురికి కాలువలు, దుర్గంధం, ట్రాఫిక్ కష్టాలు, యాక్సిడెంట్లకు నిలయంగా ఉండె. ఇప్పుడు ఖమ్మం అంటే సిక్స్ లైన్ రోడ్స్, సందుల్లో కూడా వైట్ టాప్ సిమెంట్ రోడ్స్. దారి పొడవునా దగదగలాడే లైట్స్, పచ్చని చెట్లు దర్శనమిస్తున్నాయి. ఇవన్నీ ఏదో మంత్రమేస్తే జరగలే. మీ మంత్రి పువ్వాడ అజయ్ కష్టపడి పనిచేస్తే జరిగింది. పువ్వాడ ప్రజల మధ్య ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాడు. 'వాడవాడలా పువ్వాడ' అని నేను పేపర్లలో చదివిన' సీఎం పేర్కొన్నారు. 'ఒకప్పుడు ఖమ్మం పట్టణంలో రోడ్ నెట్వర్క్ 400 కిలోమీటర్లు ఉండె. ఇప్పుడు దాన్ని 1,115 కిలోమీటర్లకు తీసుకుపోయినం. ఒకప్పుడు మోరీల పొడవు 205 కిలోమీటర్లు ఉండె. ఇప్పుడు దాన్ని 1,592 కిలోమీటర్లకు తీసుకుపోయింది పువ్వాడ కాదా అని నేను అడుగుతున్నా. గోళ్లపాడు ఛానెల్, లకారం చెరువు చిటికేస్తే అభివృద్ధి కాలే. ఏడు సంవత్సరాలు కష్టపడి పనిచేస్తే అయినయ్. లకారం చెరువు నగరవాసులకు ఆనందాన్ని పంచే ప్రదేశంగా తయారైంది. ఒకప్పటి లకారానికి ఇప్పటి లకారానికి పోలికే లేదు. ధంసలాపురం బ్రిడ్జి గురించి కావచ్చు, మున్నేరు పొంగితే వరదలు వచ్చే ప్రాంతాల గురించి కావచ్చు.. అజయ్ దాదాపు నాతోటి పంచాయితీనే పెట్టుకున్నడు. పట్టుబట్టి రూ.700 కోట్ల నిధులను మంజూరు చేయించుకుని అభివృద్ధి పనులు చేసిండు. పట్టణాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని అజయ్ చూస్తున్నడు. నేను మిమ్మల్ని ఒక్కటే కోరుతున్నా. దయచేసి మంచి చెడు ఆలోచించి ఓటు వేస్తే మీకు ఇంకా మంచి జరుగుతది. పువ్వాడ అజయ్‌ను గెలిపిస్తే మిమ్మల్ని పువ్వుల్లో పెట్టి చూసుకుంటడు. కాదని తుమ్మలు, తుప్పలు తెచ్చుకుంటే మీకే తుమ్మ ముళ్లు గుచ్చుకుంటయ్. మరి తుమ్మ ముళ్లు కావాల్నో, పువ్వాడ పువ్వులు కావాల్నో మీరే తేల్చుకోండి' అని సీఎం వ్యాఖ్యానించారు.

**తుమ్మల, పొంగులేటిపై కేసీఆర్ విసర్లు...**

ఖమ్మం జిల్లాకు చెందిన తుమ్మల, పొంగులేటిపై సీఎం కేసీఆర్ సైటైర్లు వేశారు. ఓ వ్యక్తికి పిలిచి మంత్రి ఇచ్చి జిల్లాను అప్పగిస్తే సాధించిన ఫలితం గుండుసున్నా అని సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. 'ఖమ్మంలో నిలబడ్డ వ్యక్తుల గుణగణాలు మీకు తెలుసు. ఒకాయన అయితే చాలా గొప్పవాడు. పోయినసారి ఓడిపోతే మంత్రి పదవి ఇచ్చిన అని నేను చెబితే.. నాకే మంత్రి పదవి ఇప్పిచ్చానని ఆయన చెప్పిండు. అదంత చరిత్ర మీ కండ్ల ముందున్నది. మీ సాక్షిగా జరిగింది. ఇదే అజయ్ కుమార్ చేతిలో ఓడిపోయి మూలకుపడి ఉంటే.. మంత్రిని చేసి జిల్లా అప్పగిస్తే ఆయన సాధించిన ఫలితం గుండుసున్నా. ఒక్క అజయ్ తప్ప ఎవరూ గెలువలేదు' అంటూ తుమ్మలపై విమర్శలు చేశారు.

**పొంగులేటిపై పరోక్ష విమర్శలు**

'మొన్న సత్తుపల్లి సభలో చెప్పాను. ఈ జిల్లాలో ఇద్దరు కరకట ధమనకులు ఉన్నరు. చిన్నయ్యసూరి కథ చదివితే కరకట ధమనుల కథ, చరిత్ర తెలుస్తుంది. వీరిద్దరి పీడ వదిలించిన ఖమ్మంలో మంచి ఫలితాలు ఖమ్మంలో రాబోతున్నయి. ఎవరికి కూడా అనుమానం అవసరం లేదు. ప్రజాస్వామ్యంలో మాటలకు కూడా పద్ధతి ఉంటది. మాటలు అందరికీ వస్తయ్. తిట్టాలంటే తిట్లు తక్కువ ఉన్నయా? రేపు గియ్యాళ్ల దాక తిట్టొచ్చు. అదికాదు కదా రాజకీయం అంటే.. అరాచకంగా మాట్లాడకూడదు. బీఆర్ఎస్ పార్టీ వాళ్లను ఒక్కరినిగూడ.. అసెంబ్లీ గడప తొక్కనియ్య అని ఒక అర్భకుడు మాట్లాడుతున్నడు. నువ్వు ఖమ్మం ప్రజలను గుత్తపట్టినవా? జిల్లాకు జిల్లానే కొనేసినవా? అని పొంగులేటి పేరెత్తకుండా విమర్శలు గుప్పించారు. ఆయన మాటల్ని ఖమ్మం జిల్లా ప్రజలు దీన్ని సహిస్తరా? ప్రజాస్వామ్యవాదులు దీన్ని సహిస్తరా? ఎంత వరకు ఇది ధర్మం. ఇది చైతన్యవంతమైన జిల్లా. పోరాటాల ఖిల్లా. కమ్యూనిస్ట్ పార్టీలు ఎంతో చైతన్యం తీసుకువచ్చాయి. అందుకే మొదట మీతో ప్రార్థించింది.. విక్షణాయుతంగా ఎవరు గెలిస్తే ఈ రాష్ట్ర ప్రయోజనాలకు మంచిదో.. ఎవరి చేతుల్లో తెలంగాణ సురక్షితంగా ఉంటదో మీ అందరికీ తెలుసు అంటూ పేర్కొన్నారు.

**రాబోయేది ప్రాంతీయ పార్టీల యుగం...**

'బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ జెండా ఎత్తినయా? తెలంగాణ ఉద్యమాన్ని ఎప్పుడన్నా భుజానికి ఎత్తుకున్నరా? మనం ఎత్తుకున్నప్పుడు మనల్ని అవమానించారు.. కాల్చి చంపారు.. జైళ్లలో పెట్టారు తప్పా వాళ్లకు ఎందుకు ప్రేముంటదు. కాంగ్రెస్ నాయకులకు ఢిల్లీలో స్విచ్ వస్తేనే ఇక్కడ లైట్ వెలుగుతుంది. మరి ఢిల్లీ గులామ్ల కింద ఉండి.. మనం కూడా గులామ్ అవుదామా? ఈ రోజు ఖమ్మంలో చెబుతున్నా.. కేసీఆర్ అన్నట్లే నిజమైందని అంటరు. రాబోయే రోజంతా కూడా ప్రాంతీయ పార్టీల యుగం రాబోతున్నది. ఎక్కడి వారు అక్కడ ఉంటేనే.. ఆ రాష్ట్రం ప్రయోజనాలు కాపాడుతారు. వాళ్లకు కడుపు నొప్పి ఉంటది.. కాళ్ల నొప్పి ఉంటది.. చేసుకుంటరు.. ఎలా ఉన్న ఖమ్మాన్ని.. ఐదారేళ్లలో ఎలా చేసుకున్నాం మీ కండ్ల ముందే ఉన్నది. కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. వీటన్నింటిపై విచారించి, ఆలోచించి అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటేసి పువ్వాడ అజయ్ కుమార్ను గెలిపించాలని కోరుతున్నా'అంటూ కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ సభలో మంత్రి, బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామ నాగేశ్వరరావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధు, ఎంఎల్ఏలు కందాళ ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మళ్ళీ గెలిస్తే చిప్ప చేతికే

హుస్నాబాద్, నవంబర్ 5 (మనం న్యూస్): కేసీఆర్ మళ్ళీ గెలిస్తే ప్రజలకు చిప్ప చేతికే వస్తుందని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ. కోదండరాం అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని వైశ్యభవన్‌లో ఆదివారం ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం మిడ్‌మానేరు ప్రాజెక్టు వద్ద వరద కాలువలు నింపితే మిడ్‌మానేరు నుండి హుస్నాబాద్ ప్రాంతంకు నీళ్లు వస్తాయన్నారు. దేవాదుల ప్రాజెక్టు నుండి నీళ్లు తీసుకొస్తే ఆ నీళ్లు కూడా హుస్నాబాద్ ప్రాంతంకు చేరుకుంటే సాగునీరు వస్తాయన్నారు. తొమ్మిదన్నర సంవత్సరాలలో లక్ష కోట్లు ఇరిగేషన్ మీద ఖర్చు చేసిన ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉందని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టర్ల ప్రాజెక్టు అని ఆయన ఆరోపించారు. కాంట్రాక్టర్ల జేబులు నింపడానికి తీసుకువచ్చిన ప్రాజెక్టు కాళేశ్వరం అని ఆయన పేర్కొన్నారు. రూ.76 వేల కోట్లతో ప్రాజెక్టును డిజైన్ చేసారు. కానీ రూ.1 లక్ష 87 కోట్లకు పెరిగిందన్నారు. దాని ఖర్చు 141 శాతం పెరిగిందన్నారు. ఆ పెరిగిన ప్రాజెక్టును ముఖ్యమంత్రి కేసీఆరే ఇంజనీరు అయ్యి ఆగండి మీకెం తెలుసు అంటూ ఇంజనీర్లను పక్కకు పెట్టి ఇష్టానుసారంగా ప్రాజెక్టును డిజైన్ చేస్తే నాలుగేళ్ళ కాలంలో 100 టిఎంసిల నీళ్లు కూడా తీసుకురాలేదన్నా రు. లెక్క ప్రకారం 120 టిఎంసీల నీళ్లను తోడలన్నారు. హుస్నాబాద్ ప్రాంతానికి నీళ్లు రావాలంటే పంపులు పని చేయాలన్నారు. కానీ ఆ పంపులు మునిగినయి అన్నారు. ఎల్లంపల్లి నుండి గోదావరికి వచ్చే సొరంగ మార్గం లీకై పరిస్థితి ప్రమాదకరంగా ఉందన్నారు. మధ్యమానేరు నుండి పైకి నీళ్ళు తెచ్చేటువంటి సొరంగాలు కూడా లీకైతున్నాయని ఆయన తెలిపారు. మల్లన్నసాగర్‌లో 15 టిఎంసీలు నీళ్లు నింపితే తూమ్ కిందకే పోతాయని ఆయన ఆరోపించారు. ఆ ప్రాజెక్టు నుండి నీళ్లను ఎత్తిపోసుకునే చాన్స్ లేదన్నారు. తెలంగాణలో 33 ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. అందులో రెండు రద్దు అయినవి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఖర్చు చేసిన పైసలతో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి అయ్యేవి అన్నారు. కాళేశ్వరం అనే గుదిబండకు లక్ష కోట్లు ఖర్చు పెట్టి అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసారని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టర్ ప్రపంచంలోనే అత్యంత సంపన్నుల స్థానంలో ఆయన స్థానం సంపాదించారన్నారు. గిన్నిస్ బుక్‌లో ఎక్కాలని వారం రోజుల్లోనే 25 వేల టన్నుల కాంక్రీట్ అడ్డగోలుగా వాడడంతోనే ప్రాజెక్టుకు పగుళ్ళు వస్తున్నాయని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని పైపై లెక్కలు తీస్తేనే రూ.25 వేల కోట్లు గల్లంతు అయ్యాయన్నారు. కేంద్రం నుండి వచ్చిన నిపుణుల బృందం డిజైన్ లోపం, నాణ్యత లోపం, నిర్మాణం సరిగా జరగలేదన్నారని ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళలు పనికి రాకుండా అయ్యాయి అన్నారు. లక్షల కోట్లు కుమ్మరించి కట్టిన కాళేశ్వరం బ్యారేజీలు ఇవ్వాళ పనికిరావన్నారు. తెచ్చిన అప్పు ప్రతి సంవత్సరం రూ.11 వేల కోట్లు వడ్డీ కట్టాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కట్టినపుడు భూనిర్వాసితులకు తక్కువ పరిహారం అందజేసారని ఆయన గుర్తు చేసారు. పోలీసులతో కొట్టించి జేసిబిలతో కూల్చి ప్రజలను ఖాళీ చేపించారని ఆయన మండిపడ్డారు. తెలంగాణకు రూ.5 లక్షల కోట్ల అప్పుకు కారణం కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారు. కాళేశ్వరం ఎలా కొట్టుకుపోతుందో కేసీఆర్ అలా కొట్టుకుపోతాడంటూ ఆయన ఆరోపించారు. కేసీఆర్ నిరంకుశ పాలనను అంతమొందించేందుకు ప్రజలందరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ధరణిలో రోజుకో డ్రామా ఉంటుందన్నారు. ధరణిలోని సమస్యలను సవరించాలని ఆయన కోరారు. తప్పులు పోతే సవరించే ఆప్షన్ ఉండలన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ జనసమితి మద్ధతు ఉంటుందన్నారు. హుస్నాబాద్‌లో తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారని ఆయన తెలిపారు. పొన్నంను గెలిపించుకునేందుకు ఉద్యమకారులు, ప్రజలందరూ కదలిరావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ రుణముక్తి చైర్మన్ లక్ష్మారెడ్డి ప్రొఫెసర్‌లు వీరన్న నాయక్, బాపిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ వల్లపు రాజు, పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మేకల వీరన్న, కొయడ కొమురయ్య, తదితరులున్నారు.



# ఈ ఎన్నికల్లో దొరలు కాదు.. ప్రజలు గెలవాలి

(మొదటిపేజీ తరువాయి)

చేసి ఖజానాను లూటీ చేశారు కాబట్టే తెలంగాణ వచ్చే పదేళ్లయినాప్రజల జీవితాల్లో వెలుగులు రాలేదన్నారు. రెండో రోజు ఎన్నికల ప్రచారంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆదివారం మధిర నియోజకవర్గం, ముదిగొండ మండలం, మల్లన్నపాలెంలో ప్రచారాన్ని ప్రారంభించారు. పమ్మి, చిరుమర్రి, సువర్ణపురం, ముదిగొండ, వెంకటాపురం గ్రామాల్లో కొనసాగించి గోకినపల్లి గ్రామంలో ముగించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి భట్టి విక్రమార్కకు మద్దతు తెలిపి ప్రచారానికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ప్రజలను ఉద్దేశించి భట్టి విక్రమార్క మాట్లాడారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో పరిశ్రమలు, ప్రాజెక్టులు, ఉద్యోగాలు రాకపోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడిన దోపిడీయే కారణమని విమర్శించారు. తెలంగాణ ప్రజల కలలు నిజం చేయడానికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే వారి కలలను కల్లలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో బిఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమాడిందన్నారు. డిగ్రీలు, పీజీలు, ఉన్నత చదువులు చదివిన యువత ఉద్యోగాలు రాకపోవడంతో ఉపాధి హామీ పనులకు, భవన నిర్మాణ పనులకు వెళ్తున్నారంటే... ఈ పాలకులు సిగ్గుపడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, ప్రశ్న పత్రాలు లీకేజీ లేకుండా టిఎస్‌పిఎస్‌సి ద్వారా పకడ్బందీగా పరీక్షలు పారదర్శకంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లో ఉందని, వారి భవిష్యత్తుకు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ఉంటుందని అన్నారు. మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ కల్పించిందన్నారు. దేశంలో లౌకికవాదాన్ని నిలబెట్టి మైనార్టీలకు రక్షణగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందన్నారు. దేశంలో హిందూ, ముస్లిం భాయి, భాయి అంటూ సోదర భావాన్ని నెలకొల్పుతున్నామని పేర్కొన్నారు. లౌకికవాదానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటేనే దేశంలో మైనార్టీలకు రక్షణ దొరుకుతుందని తెలిపారు. ప్రజల తెలంగాణ ఏర్పాటు ద్వారానే తెలంగాణ ప్రజలు కన్నటువంటి కలలు, ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ప్రజల సంపద ప్రజలకే పంచడానికి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను తీసుకొచ్చిందన్నారు. సీఎల్పీ నాయకుడిగా భట్టి విక్రమార్కనైనా నేను, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇద్దరం కలిసి గ్యారెంటీ కార్డులపై సంతకాలు చేసి మా పార్టీ కార్యకర్తల ద్వారా ప్రతి ఇంటింటికి పంపిస్తున్నామని, వాటిని జాగ్రత్తగా భద్రపరచుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో తాము సంతకాలు చేసి పంపించిన గ్యారెంటీ హామీ పత్రంలో ఉన్న అన్ని గ్యారెంటీలను అమలు చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజలందరూ బాగుపడాలన్నదే కాంగ్రెస్ ధ్యేయం అన్నారు. కులమత రాజకీయాలకతీతంగా అందరి అభివృద్ధి చేసేటువంటి కాంగ్రెస్‌ను ఈ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వం వారి పార్టీ వాళ్లకు మాత్రమే ఇస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని పార్టీల కార్యకర్తలకు ఆరు గ్యారంటీలను ఇస్తామన్నారు. దళితుడిని సీఎం చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ కు ఆ మోసం తెలియదన్నారు. ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు జోనల్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు కాంగ్రెస్ అనుబంధ శాఖల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ సానుకూల పవనాలు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యనాయకులు, కార్యకర్తలు బూత్‌స్థాయిలో సమర్థవంతంగా పనిచేసి కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకుని అవినీతి అక్రమాలను ప్రశ్నించిన వారిపై దొంగకేసులు పెడుతున్నారని ప్రభుత్వ, ప్రైవేట్ భూములను తన అనుచరులతో కబ్జాలు చేయిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దోచుకున్నారని ఒక ఏకరం కూడా నీరుపారకుండానే మేడిగడ్డ ప్రాజెక్టు నెర్రలు బారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6గ్యారెంటీ పథకాలు కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్... మేడిగడ్డకు వచ్చే దమ్ముందా?

(మొదటిపేజీ తరువాయి)

నివేదిక ఇచ్చిన కేంద్ర బృందంపై అవాకులు పేలుతున్న కేటీఆర్‌కు దమ్ముంటే 'డేట్, టైం ఫిక్స్ చేయ్... ఇరిగేషన్ నిపుణులతో కలిసి మేడగడ్డకు వస్తా. మీ అయ్యను తీసుకురా... అక్కడ జరిగింది అవినీతి, అక్రమాలని నిరూపిస్తా.. అంటూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ సవాల్ విసిరారు. ఆదివారం కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల వద్దకు వచ్చిన బండి సంజయ్ వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులను కలిశారు. వాలీబాల్ పోటీల్లో విజేతలకు బండి సంజయ్ చేతుల మీదుగా నిర్వాహకులు కప్‌ను అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డిని చూస్తే జాలేస్తోందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం కానీయొద్దని ముస్లిం పెద్దలంతా రాహుల్ గాంధీని కలిశారని, అందుకు ఆయన సైతం అంగీకరించినట్లు తనకు సమాచారం ఉందన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు తెలిపిన బండి సంజయ్ ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈనెల 7న ఎల్బీ స్టేడియంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరుకానున్న బీసీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. బీసీలకు బీజేపీ ఏం చేసిందని మాట్లాడే వాళ్లకు తాను చెప్పేదొక్కటేనని 'బీసీ కమిషన్ ఏర్పాటు చేసింది. బిసిని ప్రధాని నీ చేసింది. 27 మందిని ఓబిసిలను కేంద్రమంత్రులను చేసిన ఘనత బీజేపీదేనని, దేశ చరిత్రలోనే ఇంత మంది బీసీ కేంద్ర మంత్రులు లేరన్న విషయం వారు తెలుసుకోవాలన్నారు. బీజేపీలో సీఎం ఎవరనే అంశాన్ని మేం ప్రకటించబోమని, ప్రజాస్వామ్య బద్ధంగా సీఎంను ఎన్నుకుంటామన్నారు. తనకు సీఎం అయ్యే అవకాశాలున్నాయని కర్నాటక ఎమ్మెల్యే మనప్ప చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని, తాను మాత్రం హైకమాండ్ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని బండి స్పష్టం చేశారు. కరీంనగర్‌లో ఏ సర్వే చూసినా బండి సంజయ్ గెలవడం ఖాయమని చెబుతున్నాయని, గంగుల కమలాకర్ ఓడిపోవడం ఖాయమని తేలిందని, అందుకే కేసీఆర్ ఆయనకు బి.ఫాం ఇవ్వకుండా చాలారోజులు జాప్యం చేశారన్నారు.

## కొడంగల్‌తో పాటు తెలంగాణలో కూడా గెలుద్దాం

హైదరాబాద్, నవంబర్ 5 (మనం న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అందుకు కొడంగల్‌తో పాటు తెలంగాణను కూడా గెలుద్దాం అంటూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 3వ తేదీన కాంగ్రెస్ గెలుపు ఖాయమని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. నేడు టిపిసిసి చీఫ్ కొడంగల్ నుంచి రేవంత్ రెడ్డి నామినేషన్ వేయనున్నారు. ఈ మేరకు ఆయన ఈ విషయాన్ని ట్విట్టర్లో ప్రకటించారు. ఉదయం 10 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

- ఇది ఆరంభం మాత్రమే
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ



బెజ్జంకి, నవంబర్ 05, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మండల బ్లాక్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి సమక్షంలో జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీపూర్ మొదటి వార్డు మెంబర్ ఏగొల్ల అంజయ్య, ముక్కిస రమణారెడ్డి, నీలం మధుకర్‌రెడ్డి, ముక్కిస వీరారెడ్డి, శ్రీహరి, రాజిరెడ్డి, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు తాడిచెట్టు రాజయ్య, బోనగిరి తిరుపతి, లింగాల ధనరాజ్, వకీల్ , బోనగిరి స్వామి, బోనగిరి మల్లేశం, మల్లయ్య, రాజమల్లు, లచ్చయ్య, పోచయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఇది ఆరంభం మాత్రమే అని, ఈ ఎన్నికల్లో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అవడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## మూడవసారి కేసీఆర్‌ను సీఎం చేద్దాం

- డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి
- రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా



ములుగు, నవంబర్ 05, (మనం న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మూడవసారి కేసీఆర్‌ను సీఎం చేద్దామని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషాలు అన్నారు. ఆదివారం చీలసాగర్, వగునూతి గ్రామాల్లో ఎంపిటిసి కొన్యాల మమత, బాల్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. రైతులకు అండగా నిలిచిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. కావున ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బిఆర్ఎస్‌కు ఓటేసి కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, మండల జనరల్ సెక్రటరీ కుక్కల బాబు గౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గణేష్ గుప్త, రైతుబంధు సమన్వయ సమతి అధ్యక్షులు నరసింహారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు వంగ అక్షిత రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లాకు మద్దతుగా తరలిన కుర్మ సంఘం నాయకులు



చేర్యాల, నవంబర్ 05, (మనం న్యూస్): జనగామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం జనగామ నియోజకవర్గ కేంద్రంలో కుర్మ సంఘం ఆత్మీయ సభకు చేర్యాల కుర్మ సంఘం నాయకులు భారీ ర్యాలీతో తరలివెళ్లారు.ఈ సందర్భంగా కుర్మ సంఘం మండల అధ్యక్షులు శేవల్ల రాజయ్య మాట్లాడుతూ గొల్ల కురుమల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. గొల్ల కుర్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేని విధంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. సామాజికంగా యాదవ, కుర్మలు అత్యధిక జనాభా కలిగి ఉన్నారని, గత ప్రభుత్వాలు యాదవులను పట్టించుకోలేదని, కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని విమర్శించారు. యాదవ కురుమల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు యాదవ, కురుమలు రుణపడి ఉండాలని పిలుపునిచ్చారు.జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్‌కు కుల సంఘాల మద్దతు



అమీన్‌పూర్, నవంబర్ 05, (మనం న్యూస్): మున్సిపల్ పరిధిలోని బాలాజీ కన్వెనషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు క్షత్రియ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి, శాసన మండలి ఛైర్మన్ భూపాల్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ విజయానికి ఏకగ్రీవ మద్ధతు ప్రకటిసుతన్నామన్నారు. ఈసారి హ్యాట్రిక్ విజయం అందించి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నర్సింహా గౌడ్, ఆర్‌సిపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, సింధు ఆదర్శ్‌రెడ్డి, కౌన్సిలర్ సాధువు మల్లేష్, బాయిని బాలమణి బాలరాజు, కొల్లూరు చంద్రకళ గోపాల్, రాజేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు యూసుఫ్, సీనియర్ నాయకులు శేఖర్, సత్యనారాయణ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమిష్టిగా ముందుకెళ్తాం.. కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- నిరుద్యోగ సమస్య తీరేదెప్పుడు?
- స్థానిక కూలీలకు ఉపాధి ఏది?
- ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేదా
- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా
- సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ





సిద్దిపేట, నవంబర్ 05, (మనం న్యూస్): టిక్కెట్ కోసం అందరం ప్రయత్నం చేశాం. చివరకు అధిష్టానం ఆశీస్సులు నాకు లభించాయి. టిక్కెట్ ఆశించిన వారంతా అండగా ఉంటామంటున్నారు. సిద్దిపేట కాంగ్రె



స్‌లో చీలికలు అన్నమాట అవాస్తవం. సమిష్టిగా వెళ్తాం, ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు వివరిస్తాం, సిద్దిపేటపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. నియోజకవర్గ అభ్యర్థిగా తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగుతానని, 37 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ వస్తున్న వారందరికీ అండగా ఉంటానన్నారు. అభివృద్ధి మాటున జరుగుతున్న అవినీతిని ఎక్కడికక్కడ ఎండగడుతామని, అభివృద్ధి జరిగిందని వారు చెబుతున్నట్టు నిజమే అయితే నిరుద్యోగ సమస్య ఎందుకు తీరలేదన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిందిపోయి మద్యం, బిర్యానీలకు అలవాటు చేస్తూ వారి జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తున్నారన్నారు. ఉన్నత చదువులు చదువుకున్నా నోటిఫికేషన్‌లు రాకపోవడంతో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని ఆరోపించారు. సిద్దిపేటలో జరుగుతున్న పనుల్లోనూ ఇతర రాష్ట్ర కూలీలే ఉన్నారని, కనీసం స్థానిక కూలీలకు ఉపాధి కల్పించడంలో కూడా హరీష్‌రావు విఫలమయ్యారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో వసతులను పట్టించుకోవడం లేదని, వైద్య శాఖ మంత్రిగా కొనసాగుతున్న హరీష్‌రావుకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేకుండాపోయిందన్నారు. దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి జరిగితే సిద్దిపేటలో వైద్యం చేయించకుండా హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లడంతోనే పేదోడికో వైద్యం, ఉన్నోడికో వైద్యం అన్న విషయం అర్థమవుతుందన్నారు. రోడ్డు విస్తరణలు, ప్రాజెక్టుల నిర్మాణంలో ఎంతో మంది రోడ్డున పడ్డారని, వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత లేదా అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భూమిని కోల్పోతున్న నిర్వాసితులకు ఒక్కో చోట ఒక్కో ధరను కేటాయించి పరిహారం ఇవ్వడంలోనూ పరిహాసం చేశారన్నారు. దళితబంధు, బిసిబంధు, పేదోళ్లకందలేదని, డబుల్ బెడ్‌రూమ్‌లు పార్టీ కార్యకర్తలకే అందాయని, నిరూపించేందుకు తాము సిద్ధమని, దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ చేశారు. ఏకగ్రీవం మాటున బెదిరింపులు జరుగుతున్నాయని, వీటిని ఎక్కడికక్కడ అడ్డుకుంటామన్నారు. ఈ సమావేశంలోపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, గంప మహేందర్, నాయకులు గూడూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇమామొద్దీన్, మీసం నాగరాజు, బొమ్మల యాదగిరి, మార్క సతీష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, కలీమొద్దీన్, గోపికృష్ణ, వంగరి నాగరాజులు పాల్గొన్నారు.

**- రామునిపట్లలో ప్రచారం**

ఎన్నికల్లో భాగంగా సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ రామునిపట్ల గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారరు. ఆరు గ్యారంటీలను ఇంటింటికి వెళ్లి వివరిస్తూ ఒక్కసారి అవకాశం ఇవ్వాల్సిందిగా అభ్యర్థించారు.

# అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేద్దాం

- కాంగ్రెస్ మేనిఫెస్టో చూస్తే బిఆర్ఎస్ నాయకులకు భయం
- తూర్పు జయరెడ్డి



కొండాపూర్, నవంబర్ 05, (మనం న్యూస్)ః అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేద్దామని తూర్పు జయ ప్రకాష్‌రెడ్డి కూతురు జయరెడ్డి అన్నారు. సంగారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాష్‌రెడ్డి కూతురు జయ రెడ్డి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గంగారం, మహ్మద్‌పూర్, శివన్నగూడెం, కోనాపూర్ గ్రామాలలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకటించిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రకటించిన గ్యారంటీలతో బిఆర్ఎస్ నాయకులకు భయం పట్టుకుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీకొట్టడం బిఆర్ఎస్‌కే చెల్లుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం తన తండ్రికి మరోసారి కల్పించాలని వేడుకున్నారు. తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరి



గిందేమీ లేదని ఎద్దేవా చేశారు. సంగారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి డబుల్ బెడ్‌రూమ్‌లు, ఒక్క దళితునికి దళజతబంధు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి పేద కుటుంబానికి రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తామన్నారు. రైతు బంధు పథకం ద్వారా ప్రతి సంవత్సరానికి రూ. 15 వేలు అందిస్తామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉటుందన్నారు. అనంతరం ఛత్రపతి యువజన సంఘం నాయకులు 60 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వై. ప్రభు, ఎంపిపి మనోజ్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృపకుమార్, కొండాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, జనరల్ సెక్రటరీ నర్సింలు, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ సునీల్, వెంకటేశం, మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, మల్లేశం, శంకర్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ తెలంగాణ బిడ్డలే

- బిఆర్ఎస్‌లో చేరిన ఇస్నాపూర్ రాయలసీమ సంక్షేమ సంఘం
- ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు, నవంబర్ 05, (మనం న్యూస్): ఉపాధి కోసం ఎక్కడి నుండో వచ్చి ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న వారందరికీ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన రాయలసీమ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి అవకాశాల కోసం ఎంతో దూరం ఉన్న ఊరిని వదిలేసి పటాన్‌చెరు నియోజకవర్గంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారందరి అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్ పార్టీ బాధ్యత అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో తగు ప్రాధాన్యత అందించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాల్లోనూ భాగస్వాములను చేస్తామన్నారు. అనంతరం సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ తమ కష్ట సుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గోవర్ధన్‌రెడ్డి, బండ రాజు, రాంప్రసాద్, సుధాకర్, కృష్ణారెడ్డి, పాములేటి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# చింతా ప్రభాకర్‌కే మా మద్దతు

- పూర్తి మద్దతు తెలిపిన లింగాయత్ సమాజం



సంగారెడ్డి, నవంబర్ 05, (మనం న్యూస్): బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కే మా పూర్తి మద్దతు ఇస్తామని లింగాయత్ సమాజం పేర్కొంది. సంగారెడ్డి పట్టణంలోని పిఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వీరశైవ లింగాయత్ సమాజం ఆత్మీయ సమ్మేళనానికి చింతా ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతా ప్రభాకర్‌కు తమ పూర్తి మద్ధతు ఇస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. తమ సమాజం కోసం చింతా ప్రభాకర్ ఎంతగానో కృషి చేశారన్నారు. అనంతరం ఎంపి బిబి పాటిల్ మాటాల్డుతూ లింగాయత్‌ల పూర్తి మద్దతు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కే అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో పదేళ్లలో 60 సంవత్సరాల అభివృద్ధి జరిగిందన్నారు. తన బాల్యం మొత్తం లింగాయత్‌ల మధ్య సాగిందని, రాజకీయంగా నన్ను గెలిపించే ప్రయత్నంలో భాగంగా లింగాయత్‌ల అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. అర్హతను బట్టి ప్రభుత్వంలో చోటు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీరంతా మద్ధతిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీహరి, శివరాజ్ పాటిల్, మామిళ్ల రాజేందర్, డిసిసి వైస్ ఛైర్మన్ పట్నం మాణిక్యం, ఆత్మకూరు నాగేష్, లింగాయత్ సఘం జిల్లా మహిళా అధ్యక్షులు ముద్ద శశికల, జనరల్ సెక్రటరీ శారద, సదాశివపేట అధ్యక్షులు చీల మల్లన్న, సంగారెడ్డి అధ్యక్షులు ప్రసాది మధుశేఖర్, కంది సర్పంచ్ విమల వీరేశం, గౌరవ అధ్యక్షులు మంజుల, మీడియా ఇంచార్జ్ నవీన్ కావల్స్కర్‌తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆయా గ్రామాల నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



చేర్యాల, నవంబర్ 05, (మనం న్యూస్)ః చేర్యాల మండలంలోని రాంపూర్, కడవేర్గు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి కొమ్మూరి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో నేడు నియంత పాలన సాగుతుందని, ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ అలుపెరుగని పోరాటం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, ఆరు గ్యారంటీ పథకాలు, రైతు యువత డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పథకాలకు ఆకర్షితులై యువత కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కడవేర్గు గ్రామ వార్డు సభ్యులు బుస్సా శ్రీనివాస్, నరేష్, ఆరుట్ల ఎల్లమ్మ, కొయ్యడ అన్నపూర్ణ, గరునపల్లి రేణుక, ఆరుట్ల కృష్ణవేణి, రవ్వ సత్తవ్వ తదితరులు పాల్గొన్నారు.

## మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం

- ఆయా పార్టీల నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు



పటాన్‌చెరు, నవంబర్ 05, (మనం న్యూస్): పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ అగ్నికుల క్షత్రియ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే , బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి, శాసన మండలి మాజీ ఛైర్మన్ భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నియొజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి చిన్నకంజర్ల సర్పంచ్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బీజేపి, కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో మహిపాల్‌రెడ్డికి మూడోసారి ఘన విజయాన్ని అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, బిఆర్‌ఎస్‌వి మండల అధ్యక్షులు సాయి, దుర్గేష్, నర్సింలు, అశోక్, బాలు, నిరంజన్, రాజేష్, వెంకటేష్, బాబు, ముఖీమ్, గణేష్, కాలిమ్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన యువ నాయకులు పట్నం రవితేజ



సంగారెడ్డి, నవంబర్ 05, (మనం న్యూస్): బిఆర్ఎస్ యువ నాయకులు పట్నం రవితేజ ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రి హరీష్‌రావు నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్నం రవితేజకు సంగారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి గెలుపు కోసం పలు సూచనలు, సలహాలు మంత్రి హరీష్‌రావు చేశారు. సంగారెడ్డి నియోజకవర్గ యువతకు ప్రాధాన్యత ఇస్తూ రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో గుర్తింపు ఇవ్వాలని మంత్రిని పట్నం రవితేజ కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

# అబద్దాల కేసీఆర్‌ను తాడుతో కట్టేసి గుణపాఠం చెప్పాలి

- అవినీతి పల్లాను జనగామకు తెచ్చాడు జాగ్రత్త
- అబద్దాల అవినీతి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌కే దక్కుతుంది
- బీఆర్ఎస్ పార్టీలో అందరూ ఉద్యమ ద్రోహిలే
- ఆంధ్రులు ఎలాగైతే దోచుకున్నారో కెసిఆర్ అంతకు రెట్టింపు దోచుకున్నాడు
- కాంగ్రెస్ వస్తే భూ కబ్జా ఉండదు సుపరిపాలన ఉంటుంది







జనగామ, సెప్టెంబర్ 05, (మనం ప్రతినిధి) : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగంగా కంటికి నిండా నిద్ర లేకుండా ప్రతి ఉద్యమ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటే తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక ఉద్యమకారులను పక్కకు పెట్టి ఉద్యమ ద్రోహులను అందలమెక్కించి లక్షల కోట్లు సంపాదించిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జనగామ కు అవినీతి పల్లాను తెచ్చాడు జాగ్రత్తగా ఉండాలని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో ప్రచారం నిర్వహించగా స్వచ్ఛందంగా వేలాదిమంది కార్యకర్తలు తరలివచ్చి కొమ్మూరికి గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ ఆమె రుణం తీర్చుకునేందుకు చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాడు. నీళ్ల నిధులు నియామకాలని తెలంగాణ ప్రజల మోసం చేసిన కేసీఆర్ను తరిమికొట్టాలని, నిరుద్యోగులను పట్టించుకోని కేసీఆర్ ఫామ్ హౌజ్ కే పరిమితమయి నిరుద్యోగ తెలంగాణగా మార్చాడని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్షల కోట్లు దోచుకుతున్న కల్వకుంట్ల కుటుంబాన్ని కాళేశ్వరం ప్రాజెక్టులో కొట్టుకుపోయే విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలపై తల ఒక్కరికి ఐదు లక్షల రూపాయల అప్పుచేశాడని, దళిత వ్యతిరేకైనా కేసీఆర్ ను తెలంగాణ పొలిమేర దాటేవరకు తరిమి కొట్టాలిని, జనగామ ను దోచుకుని 500 కోట్లు ఇస్తానని టికెట్ తెచ్చుకున్న పల్లా అడ్రస్ గల్లంతు కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు పెద్దపీట వేస్తుందని 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటని, ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని రైతులు పండించిన పంటకు క్వింటాలకు 500 రూపాయల మద్దతు నిర్ణయిస్తుందని, ఇండ్లులేని వారికి పక్కా ఇల్లు కట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని అన్నారు. తెలంగాణ పార్టీలో అందరూ ఉద్యమ ద్రోహులేనని మరోసారి బీఆర్ఎస్ కు ఓటేస్తే మరో ఐదు సంవత్సరాలు గోసపడ వలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. చదువుకునే విద్యార్థుల అకౌంట్లో నేరుగా 5 లక్షల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని, రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉంటే కాలయాపన చేస్తూ తెలంగాణ నిరుద్యోగులను మోసం చేస్తున్న కేసీఆర్ను దుబాయ్ ఫ్లైట్ ఎక్కియాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే జనగామలో ఇండస్ట్రీ కారిడార్, ఐటి సెక్టార్ ను నిర్మించబోతున్నారని, నిరుద్యోగాన్ని నిర్మూలించే కాంగ్రెస్ కు ఓటేసుకుందామని, మహిళ పీజీ కాలేజ్ తెచ్చుకుందామని, స్థానికున్ని నిజాయితీగా పనిచేస్తా ఓటు వేసి ఆదరించండి అని అన్నారు. 24 గంటల పాటు అందుబాటులో ఉండే నాయకుడిని భారీ ఎత్తున ఓట్లేసి కాంగ్రెస్ సత్తా ఏంటో చూపించాలిని, నిర్లక్ష్యం చేస్తే కేసీఆర్ కాలేశ్వరం నీళ్లల్లో ముంచేస్తాడని అన్నారు. జనగామ జిల్లాకు కేసీఆర్ వస్తే తాడుతో కట్టేసి గుణపాఠం చెప్పాలి తెలంగాణ రాష్ట్రం పేరు చెప్పి లక్షల కోట్లు సంపాదించుకుని ఆంధ్ర కాంట్రాక్టుల చేతిలో తెలంగాణ వనరులను పెట్టిన కేసీఆర్ ను ఈ ప్రాంతానికి వచ్చి ప్రచారం చేస్తే తాడుతో కట్టేసి బుద్ధి చెప్పాలని అన్నారు. జనగామ నిజాకవర్గానికి 10 సంవత్సరాల క్రితం పంపిన ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి వందల ఎకరాలను భూకబ్జా చేసి జనగామ ప్రాంతాన్ని నాశనం చేశాడని, మరో మారు అవినీతి పళ్ళాను పంపి 500 కోట్లకు ఏసరు పెట్టాడని అన్నారు. ఇందుకుగా జనగామ ప్రాంత ప్రజలు మేలుకోకపోతే మరోసారి మోసపోవాల్సిందేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంది రుణం తీర్చుకోవడానికి కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు విద్యార్థి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



నర్మెట్ట, నవంబర్ 05, (మనం న్యూస్) : మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన గంగం మహేందర్ రెడ్డి (53) అనారోగ్యంతో ఆదివారం మతి చెందగా జనగామ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారంతో బిఆర్ఎస్ నాయకులు మతుల కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరచి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్ట కష్ణంరాజు, ఎంపీటీసీ లక్ష్మి సిద్దయ్య, గంగం ప్రవీణ్ రెడ్డి, కుంటి కమలాకర్, లక్ష్మయ్య, గుంటుపల్లి అంజయ్య, కుంటి రమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## బిఫామ్ అందుకున్న సింగపురం ఇందిర



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 05, (మనం న్యూస్) : గాంధీభవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి చేతుల మీదుగా బిఫామ్ ను స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆదివారం అందుకున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి, నవంబర్ 05, (మనం న్యూస్) : పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం నాంచారి మడూరు సర్పంచ్ గుంటుక యాదలక్ష్మి యాకయ్య వాళ్ళ చిన్నాన్న గుంటుక వెంకట స్వామి హనుమకొండలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అతడిని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు


- గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి, నవంబర్ 05, (మనం న్యూస్) : పాలకుర్తి నియోజకవర్గం, పాలకుర్తి మండలం శాతపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లెపు యాదగిరి, దర్దేపల్లి గ్రామానికి చెందిన యాదవ యూత్ అధ్యక్షులు జే రమేష్ అధ్వర్యంలో 20 మంది, దేవరుప్పల మండలం, చిన్నమడూరు గ్రామానికి చెందిన వేణుగోపాల స్వామి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మొలుగురి గణేష్ అధ్వర్యంలో 20 మంది తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని గ్రామాలలో చర్చ



హసన్‌పర్తి, నవంబర్ 05, (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్ నాగరాజు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా మండలంలోని సీతంపేట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్ నాగరాజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలను సందర్శించగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా సీతంపేట, గుంటూరుపల్లి గ్రామాలలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీతంపేటలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తోకల లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జాడి రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఉపసర్పంచ్ చిర్ర తిరుపతి, గుంపుల రణధీర్ రెడ్డి, చిర్ర వినయ్, జంపాల వంశీ, జంపాల చంటి, జంపాల బాబు, మిట్టపల్లి రాజేందర్, బాషబోయిన రాజయ్య, బాషబోయిన కొమురెల్లి, జనగం లింగమూర్తి, రామ్‌శెట్టి శివరాం, తోకల విగ్నేశ్వర్ రెడ్డి, బాషబోయిన ఐలయ్య, కష్ణాజి రాజు గౌస్, కష్ణదిరాజు వీరయ్య, గుంపుల మహిపాల్ రెడ్డి, బాషబోయిన శ్రీను, బాషబోయిన కొమురయ్య, వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నద్దునూరి చేరాలు, నాయకులు జంపాల యుగంధర్, బాషబోయిన ఓదెలు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. గుంటూరుపల్లి గ్రామం నుండి గ్రామ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చాణిక్య రెడ్డి, మాజీ సర్పంచ్ గంటి మదన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్, టిడిపి నుండి కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉప సర్పంచ్ భోదిరెడ్డి రెడ్డి విజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లోపల పోయిన కుమారస్వామి, వార్డు సభ్యులు నూకలబోయిన స్వామి, మటూరి తిరుపతి, మడిపల్లి స్వప్న సంతోష్, బోనం పనజ, బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు వనజ వర్ణ సమ్మిరెడ్డి, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు కడిపికొండ అనంత రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి కార్తీక్ రెడ్డి, పాకాల సతీష్ రెడ్డి, సుంకరి రాంరెడ్డి, వర్ణ సుధాకర్ రెడ్డి, ఇనుగాల సంజీవరెడ్డి ప్రజలు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు, శోభ బందెల భద్రయ్య, గడ్డం శివరాం నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ

- కొండా దంపతుల నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న ప్రజలు
- వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యేగా కొండా సురేఖ ని గెలిపించడం లక్ష్యంగా కదులుతున్న నాయకులు



వరంగల్, నవంబర్ 05, (మనం న్యూస్) : వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు కోటకు చెందిన మాజీ పిఏఎంసీ డైరెక్టర్ చందర్, 19 వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మోతిలాల్ ఆధ్వర్యంలో 2000 మంది, బిఆర్ఎస్ పార్టీ నుండి, కాంగ్రెస్ పార్టీలోకి మాజీ మంత్రి కొండా సురేఖ-కొండా మురళీధర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కొండా సురేఖ మురళీధర్ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ తూర్పులో అభివద్ధి ఎం జరిగిందో ప్రజలందరూ చూస్తున్నారని మేము చేసిన అభివద్ధి ప్రజలకు తెలుసని అన్నారు. నిరుద్యోగం పెరిగి జీవనోపాధి లేక యువత ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అధికారం హంగు ఆర్భాటాలే తప్ప సామాన్య ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. వరంగల్ నగరం ఇప్పటినుండి చిన్న వర్షాలకే ముంపుకు గురవుతున్నప్పటికీ ఇప్పటికీ కూడా శాశ్వత పరిష్కారం చూపలేక పోయారు వరదల సమయంలో మాత్రమే హడావిడి చేయడం ఆ తర్వాత సమస్యను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలతో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది అని రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జోరులో ఉందని అధికారంలోకి రావడం ఖాయం అని కొండ సురేఖ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలకు లొంగకుండా ధైర్యంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మీకు ఎలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని కార్యకర్తలు మా కుటుంబ సభ్యులని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కొండ అభిమానులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి చేరికల జోష్

- నామిని రాజేందర్, ఆకనపల్లి కొమురయ్య, కొలుగూరి రమేష్



టేకుమట్ల, నవంబర్ 05, (మనం న్యూస్) : కాంగ్రెస్ బిజెపి పార్టీల విధి విధానాలు నచ్చకనే ఆ పార్టీలను వీడి బిఆర్ఎస్ పార్టీలోకి చేరామన్నారు టేకుమట్ల మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఆదివారం రోజు బండపల్లి సర్పంచ్ నామని రాజేందర్ గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ ఆకనపల్లి కొమురయ్య టేకుమట్ల బీజేవైఎం మండల మాజీ అధ్యక్షులు కొలుగూరి రమేష్ కాంగ్రెస్ పార్టీకి టాటా చెప్పి మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో గులాబీ పార్టీలోకి చేరారు ఈ సందర్భంగా బండపల్లి సర్పంచ్ నామని రాజేందర్ ఆకనపల్లి కొమురయ్య కొలుగూరి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చక కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు నమ్మక కేవలం బిఆర్ఎస్ పార్టీ తోనే ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని ఈసారి కెసిఆర్ గండ్ర వెంకట రమణారెడ్డి గెలిస్తే ఆయన తీసుకొచ్చిన సంక్షేమ పథకాలతో మరింత గ్రామాలు, ప్రజలు అభివృద్ధి చెందుతారని తెలుసుకొని గెలిచే పార్టీ వెంట ఉండి గెలిపిస్తే నేను కూడా అభివృద్ధికి సాయపడినట్టు ఉంటుందని భావించి ఈ పార్టీలోకి చేరామన్నారు వీరిని స్వాగతిస్తూ పార్టీ నాయకులు గండ్ర భూపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి గులాబీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఎంపిటిసి పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, టి రవీందర్, నల్ల సునీత రెడ్డి, మేకల రాజు, ఆడిపు రాజేందర్, నిరంజన్, మహేందర్, దేవేందర్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్, నవంబర్ 05, (మనం న్యూస్) : ఈ నెల 7 వ తేదీన హైదరాబాద్ వేదికగా జరగబోయే బీసీ ఆత్మగౌరవ సభకు ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా ఆ సభకు సంబంధించి కరీంనగర్‌లో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, తూర్పు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు.

## రేవూరికి మద్దతుగా దండు కట్టిన కార్యకర్తలు, నాయకులు, ప్రజలు



వరంగల్ (పరకాల), నవంబర్ 05, (మనం న్యూస్) : పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదివారం ప్రచారం నిర్వహించారు. పరకాల పట్టణం జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పరకాల పట్టణ రోడ్లపై ప్రజలు బారులు తీరిన తీరు చూస్తుంటే రేవూరి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు ఆపలేరు, రోజు రోజుకి పెరుగుతోన్న ప్రజల మద్దతు పెరుగుతోందని, తన కార్యకర్తలను బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడంపై తీవ్రంగా స్పందించారు. కార్యకర్తల జోలికొస్తే ఏ స్థాయికైనా పోవడానికి సిద్ధమని హెచ్చరించారు. చల్లా ధర్మారెడ్డి చేసిన ఆక్రమణలు, దౌర్జన్యాలు పేపర్ మీద పెడితే సమాధానం చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. తన పేరు పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడంతో ధర్మారెడ్డి నిద్రపోవడమే మానేశారని రేవూరి వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధి

- పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి



నర్మెట్ట, నవంబర్ 05, (మనం న్యూస్) : అభివృద్ధి పేరుతో తెలంగాణను అప్పులపాలు చేసిన టిఆర్ఎస్కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్తోనే గెలుపు అభివద్ధి సాధ్యమని పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాపేట బొమ్మకూర్, కన్నెబోయిన గూడెం వెల్దండలలో పలు తండాలలో ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడారు. బంగారు తెలంగాణ బంగారు తెలంగాణ అంటూ ప్రజలను మోసం చేయడం తప్ప ఉద్యోగ ఉపాధి కల్పన లేక యువతను రోడ్డుపైన పడేశారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి అంటే ఉచిత విద్యా వైద్యం ఉపాధి కల్పనతో పాటుగా పరిశ్రమల ఏర్పాటు చేయాలని ఆ దిశగా విఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. టిఆర్ఎస్ ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తధ్యమని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంటి జగన్ మాజీ సర్పంచులు బానోత్ శంకర్ నాయక్ రాజు లక్ష్మీనారాయణ ఎస్టీ సెల్ ఎన్నికల ఇన్చార్జి రుణావత్ సురేష్ ప్రచార కమిటీ సభ్యులు ఉపసర్పంచ్ బానోత్ బాల్ సింగ్ నాయకులు కాలు అశోక్ లాలూ నాయక్ రామకష్ణ శ్రవణ్ కొమురయ్య బాలు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో 100 మందికిపైగా కాంగ్రెస్‌లో చేరిన యువకులు



రఘునాథపల్లి, నవంబర్ 05, (మనం న్యూస్) : రఘునాథపల్లి మండలంలోని పత్తేశాపురం గ్రామంలోని యువకులు కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో సుమారు 100 మంది కాగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ళ రవిగౌడ్, జిల్లా కాంగ్రెస్ గౌట్టం భాస్కర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ హయత్ హలీ, కోఆప్షన్ నెంబర్ షబ్బీర్ మియా, గుగులోతు కొమురెల్లి, రవి కురుమ, గౌట్టం కరుణాకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు యామంకి శ్రీనివాస్, ఇబ్రహీంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు, పాకల శ్రీనివాస్, యమంకి మనోహర్, ఎస్సీ సెల్ సందుపట్ల ప్రశాంత్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేద్దాం

- పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం



వికారాబాద్, నవంబర్ 05, (మనం ప్రతినిధి): వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం వార్డు నెంబర్ 07 ఎన్టీఆర్ కాలనీలో గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి గెలిపించాలని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వార్డు మహిళలు మంగళహారలతో ఆర్తిరెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరికి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించమని ఆర్తిరెడ్డి గారి కోరారు. ఈ సందర్భంగా ఆర్తి రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ బిజెపి పార్టీలు చేసే మోసపూరితమైన మాటలను మరియు అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మకూడదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ఆర్తి రెడ్డి గారి వెంట మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దీపా నర్సింలు గారు, ఈ కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వీణ శ్రీనివాస్ చారి గారు, మహిళ అధ్యక్షురాలు సంగీత ఠాగూర్ గారు, వార్డ్ ఇంచార్జ్ ఇర్షాద్, మహిళా నాయకులు అనిత రమేష్, నిర్మల మరియు వార్డు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మైనారిటీల మద్దతు ఎమ్మెల్యే పైలెట్‌కే

- ఎన్నడూ లేనివిధంగా మజీద్లకు, దర్గాలకు పెద్దఎత్తున
- నిధులు ఇచ్చిన ఘనత రోహిత్ రెడ్డిదే



వికారాబాద్, నవంబర్ 05, (మనం ప్రతినిధి): ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా తాండూరు పట్టణంలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దీవెన సమావేశంలో పాల్గొన్న సెంట్రింగ్ కార్మిక సంఘం సభ్యులు. ఈ సందర్భంగా వారి సమస్యల్ని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారి దృష్టికి తీసుకురాగా.. వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారిత సెంట్రింగ్ కార్మికులంతా సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే గారు .. తాండూరులో ఇంతకు ముందెన్నడూలేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత నాకే దక్కుతుందన్నారు. కేవలం రెండేళ్లలోనే రూ.16 వందల 80 కోట్లు తీసుకొచ్చి మీ బిడ్డ రోహిత్ రెడ్డి రికార్డు సృష్టించాడని తెలిపారు. మరోసారి ఆశీర్వదించండి ఇంతకు మించిన అభివృద్ధిని చేసి చూపిస్తా అన్నారు. ప్రజా దీవెనలతో ఈ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో గెలిచి తాండూరులో గులాబీ జెండా ఎగరేస్తా అని ధీమా వ్యక్తం చేశారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి చేయూతనందిస్తా

- తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి



తాండూర్ టౌన్, నవంబర్ 05, (మనం న్యూస్): తాండూర్ మండల పరిధిలోని అంతరం గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి తన వంతు చేయూతనందిస్తానని తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజున అంతారం గ్రామానికి చెందిన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కలిసి పైలెట్ రోహిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. గ్రామ సర్పంచ్ రాములు, ఎంపిటీసీ శాంత్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయానికి చేయూతనందించాలని ఎమ్మెల్యేలు కోరారు. ఇందుకు రోహిత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఆలయ నిర్మాణానికి తప్పకుండా తోడ్పాటునందిస్తానని, గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రకాష్, ఉప సర్పంచ్ జీవరత్నం, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



పరిగి, నవంబర్ 05, (మనం న్యూస్): పరిగి నియోజకవర్గంలోని దోమ మండలం దిర్సంపల్లి గ్రామానికి చెందిన వందమంది బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు నేడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు డిసిసి అధ్యక్షుడు టి రామ్మోహన్ రెడ్డి పార్టీ కండువా వేసి సధనంగా అవనించారు ఆహ్వానించారు ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నివర్గాలకు న్యాయం చేస్తామని అన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే

- రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం
- కాంగ్రెస్ అభ్యర్థి బియ్యాని మనోహర్ రెడ్డి





బషీరాబాద్, నవంబర్ 05, (మనం న్యూస్): బషీరాబాద్ మండలంలో ఆదివారం రోజు అసెంబ్లీ ఎన్నికల ప్రచార భాగంగా శ్రీ ఏకాంబి రామలింగేశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించుకొని ఇస్మాయిల్ పూర్, నీళ్ళపల్లి, మర్పల్లి, పర్వత్ పల్లి,హంక్య నాయక్,తండ, బాబు నాయక్ తండ, భోజ నాయక్ తండ, నవల్గా, మసన్ పల్లి, కొర్విచెడ్, ప్రచార కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బియ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు, ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులకు గ్రూప్ వన్ గ్రూప్ టు పరీక్షలు నిర్వహించి అభ్యర్థులకు అయోమయానికి గురి చేయడం జరిగింది, ఇంటికో ఉద్యోగం అని డబుల్ బెడ్ రూమ్ ఇయ్యలేక ఒక ఇల్లు ఇవ్వలేదు ధరణి లోపల ఎన్ని అవకతవకలు చేయడం జరిగింది , అభివృద్ధి పేరుతో పార్టీ మారిన స్థానిక ఎమ్మెల్యే ఆయన మరియు కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందని నియోజకవర్గంలో మాత్రం అందాకారంలో అయిపోయిందని అన్నారు, ఇంకా నాలుగు వారాల్లో ఏర్పడనున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కబ్జాదారులపై పీడియక్ట్ నమోదు చేసి విచారణ జరిపి మెక్కినది అంతా కక్కిస్తామని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరు గ్యారెంటీల స్కీములు తప్పకుండా అమలు చేస్తామని చెప్పారు, అదేవిధంగా యువతకు రెండు లక్షల ఉద్యోగులు ఇస్తామని, రైతులకు 15000 సంవత్సరానికి రైతు భరోసా కింద ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు, కాంగ్రెస్ అభ్యర్థి బియ్యాన్ని మనోహర్ రెడ్డికి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాకేష్, వెంకటేష్ మహారాజ్, మహారాజ్, రాము నాయక్, కలాల్ నరసింహులు గౌడ్, శంకరప్ప, రాజా వర్ధన్ రెడ్డి లక్ష్మణరావు, చందర్ నాయక్, నరేష్, సర్పంచ్ సూర్య నాయక్, దేవి సింగ్, శాంతి భాయ్, విష్ణువర్ధన్ రెడ్డి, రామ్ రెడ్డి, మునియప్ప, మల్లప్ప, కాజా, జ్యోతిఅప్ప, నరసింహులు, వివిధ గ్రామ సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## పద్మశాలీలు రాజకీయ రంగంలో రాణించాలి

- గుజ్జ సత్యం - బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు



ఎల్బీనగర్, నవంబర్ 05, (మనం న్యూస్) : విద్యా, వ్యాపార వాణిజ్య రంగాల్లో ఎంతో గుర్తింపు పొంది ఉన్న మన జాతి రాజకీయ రంగంలో కూడా రాణించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం తెలిపారు. ఆదివారం ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పున్నా గణేశ్ నేత ఆధ్వర్యంలో ఆటో నగర్‌లోని హరిణ వనస్థలిలో పద్మశాలి దసర మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ భారతదేశంలో ఎంతో ఉన్నతమైనది మన పద్మశాలి కులం అన్నారు. మన జాతిలో అద్భుతమైన మేధస్సుతో పాటు అన్ని శాస్త్రాల్లో ఎంతో మంది ప్రపంచ వ్యాప్తంగా గొప్ప స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. స్వాతంత్ర ఉద్యమం నుండి తెలంగాణ ఉద్యమం వరకు మన జాతి పాత్ర మహోన్నతమైనదని అన్నారు. సకల శాస్త్రాన్ని అభ్యసిస్తున్నాం , అన్ని వ్యాపారంలో ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి మన ఉనికిని చాతుతు న్నామని తెలిపారు. కానీ జాతి ఎదుగుదలకు ఎంతో ముఖ్యమైన రాజకీ య అధికారానికి చాలా దూరంలో ఉన్నామని అన్నారు. కారణాలు ఏమై నాప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లో కూడా మన పాత్ర ఎంతో అవసరం ఉందని తెలిపారు. మన కష్టనష్టాలు చెప్పుకోవడానికి సరైన ప్రతినిధులు లేరని అ వేధన వ్యక్తం చేశారు. గురుదర బాధ్యత మనందరం తీసుకొని రాజకీయ చైతన్యం కొరకు రాజ్యాధికారం కొరకు మన యువతలో స్ఫూర్తి నింపా లని తద్వారా అధికారం సాధించడంలో ముఖ్యపాత్ర పోషించాలని తెలిపా రు. ముఖ్యంగా పేదరికంలో ఉన్న పద్మశాలీ కుటుంబాలకు చేతనందించి ఆదుకునేందుకు అందరకు ముందుకు రావాలని, మన జాతిలో పేదరికం నిర్మూలించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేళా ఛైర్మన్ రవితేజ, అఖిల భారత పద్మశాలి సంఘము అధ్యక్షులు కం దగట్ల స్వామి, గడ్డం లక్ష్మీనారాయణ తులసీదాస్, సీత ఆంజనేయులు, రాపోలు సుధాకర్, బొమ్మ రఘురాం నేత, వేముల రాము నేత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నుండి భారీగా వలసలు


- కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



యాలాల్, నవంబర్ 05, (మనం న్యూస్): యాలాల మండల వ్యాప్తంగా బిజెపి మెల్లిమెల్లిగా తుడుచుకుబెట్టుకుపోతుంది. కాంగ్రెస్ హవాకు నాయకులు ఆ పార్టీలో చేరి మరింత బలాన్ని చేకూరుస్తున్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు ముదిరాజ్, యాలాల్ మండల బిజెపి ప్రెసిడెంట్ మహిపాల్ యాదవ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డి సమక్షంలో బిజెపి శ్రేణులు కాంగ్రెస్ లో చేరడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు పథకాలు వచ్చే ఎన్నికల్లో ఘన విజయం దిశగా తీసుకుపోలున్నాయన్నారు. బిజెపి పార్టీలో నాయకత్వలేమి స్పష్టంగా కనిపించడం వల్ల కాంగ్రెస్లోకి చేయడం జరిగిందన్నారు భవిష్యత్తులో కాంగ్రెస్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. సంఘం కుర్చీలు, జక్కపల్లి, తిమ్మాయపల్లి, దేవనూర్ గ్రామాల నుండి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు, గోరేపల్లి ఉపసర్పంచ్, ఎంకేపల్లి నాయకులు భారీ ఎత్తున 600 మందితో కాంగ్రెస్ లోకి చేరి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సీఎం కాగానే ఆరుగారెంటీలు 9 తారీకు రోజున తొలి సంతకం చేస్తాడని అనడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇతర పార్టీల నుండి వలసలు భారీగా ఉండనున్నాయన్నారు. భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డిని గెలిపించుకుంటామన్నారు. బిజెపి నుండి భారీగా వలసలుకాంగ్రెస్ లో చేరిన నాయకులుయాలాల్ నవంబర్ 5 మనం న్యూస్యాలాల మండల వ్యాప్తంగా బిజెపి మెల్లిమెల్లిగా తుడుచుకుబెట్టుకుపోతుంది. కాంగ్రెస్ హవాకు నాయకులు ఆ పార్టీలో చేరి మరింత బలాన్ని చేకూరుస్తున్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు ముదిరాజ్, యాలాల్ మండల బిజెపి ప్రెసిడెంట్ మహిపాల్ యాదవ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డి సమక్షంలో బిజెపి శ్రేణులు కాంగ్రెస్‌లో చేరడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు పథకాలు వచ్చే ఎన్నికల్లో ఘన విజయం దిశగా తీసుకుపోలున్నాయన్నారు. బిజెపి పార్టీలో నాయకత్వలేమి స్పష్టంగా కనిపించడం వల్ల కాంగ్రెస్లోకి చేయడం జరిగిందన్నారు భవిష్యత్తులో కాంగ్రెస్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. సంఘం కుర్చీలు, జక్కపల్లి, తిమ్మాయపల్లి, దేవనూర్ గ్రామాల నుండి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు, గోరేపల్లి ఉపసర్పంచ్, ఎంకేపల్లి నాయకులు భారీ ఎత్తున 600 మందితో కాంగ్రెస్‌లోకి చేరి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సీఎం కాగానే ఆరుగారెంటీలు 9 తారీకు రోజున తొలి సంతకం చేస్తాడని అనడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇతర పార్టీల నుండి వలసలు భారీగా ఉండనున్నాయన్నారు. భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డిని గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి డాక్టర్ సంపత్ కుమార్ సునీత సంపత్ గుర్రాజ్ జోషి యాలాల రాజేందర్ రెడ్డి మాజీ అధ్యక్షులు భీమయ్య జుంటుపల్లి ఎంపిటిసి వెంకటరెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు అమృతప్ప అడ్వకేట్ శ్రీనివాస్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారానికి రండి..!

- రోహిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపిద్దాం
- కాసాని జ్ఞానేశ్వర్‌ను కలిసి బీసీ సంఘం నేతలు
- శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానం



వికారాబాద్, నవంబర్ 05, (మనం ప్రతినిధి): తాండూరులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి రావాలని ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ను తాండూరు బీసీ సంఘం నేతలు కోరారు. ఆదివారం హైదరాబాద్ లో బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బీసీ సంఘంతో పాటు ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు కాసాని జ్ఞానేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి.. పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ తో పాటు పలువురు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తాండూరులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తరుపున ప్రచారానికి రావాలని కాసాని జ్ఞానేశ్వర్ ను కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే తాండూరుకు వస్తున్నట్లు హామి ఇచ్చారని రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షుకూర్, వికారాబాద్ జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, వికారాబాద్ జిల్లా ముదిరాజ్ యువజన సంఘం ఉపాధ్యక్షులు రమేష్ టైలర్, తాండూరు ప్రధాన కార్యదర్శి రాము ముదిరాజ్, సభ్యులు అంతారం సంతోష్, దుబాయ్ వెంకట్, రమేష్, రాజు, హరీ, నవీన్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## శుభకార్యంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి



కోడంగల్, నవంబర్ 05, (మనం న్యూస్): కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని మద్దూర్ మండలంలోని నందిపాడు గ్రామంలో దిడ్డి మాధురి దిడ్డి ఆంజనేయులు యాదవ్ (ఏఈ టిఎస్ ఎస్) కూతురు దిడ్డి అనన్య మొదటి పుట్టినరోజు వేడుకల్లో కొడంగల్ మున్సిపల్ చైర్మన్ శ్రీ జగదీశ్వర్ రెడ్డి పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. జగదీశ్వర్ రెడ్డి వస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున జగదీశ్వర్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలిసిన జగదీశ్వర్ రెడ్డి అభిమానులతో మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నేడు కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రేవంత్ రెడ్డి నామినేషన్ వేస్తున్నారనీ, యువజన కాంగ్రెస్ నాయకులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తాలూకా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్, దిడ్డి వెంకట్ రాములు యాదవ్, నర్సింలు పటేల్, రవికుమార్ పటేల్, కళ్యాణ్ పటేల్,ఎంపిటిసి దిడ్డి రవికుమార్ యాదవ్, భాస్కర్, జావీద్, బాలప్ప, ఏటిగడ్డ కాషాప్ప, ఆనంతి యాదవ్. గొల్ల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించడమే లక్ష్యంగా పని చేయాలి

- వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల సంజీవ రెడ్డి



మర్పల్లి, నవంబర్ 05, (మనం న్యూస్): బారస పార్టీ అధినేత దళితులకు మూడు ఎకరాలు దలితున్ని సీఎం చేస్తామన్నారు రుణమాఫీ, యస్‌సి కార్పొరేషన్, బిసి కార్పొరేషన్,రైతులకు సంబంధించిన డ్రిప్ స్పింకర్స్ వాటి జడ లేక దాదాపు 9 ఎండ్ల దినం గడుస్తుంది పేరుకు మాత్రమే రాజ్యం అని మాయమాటలు సీఎంగ ఉన్నారని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకుల సంజీవ రెడ్డి మండి పడ్డారు అప్పటి మ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన రైతు రాజ్యమే అన్నారు ఏకకాలంలో రుణమాఫీ రైతులకు సబ్సిడీలు ఇలా ఎన్నో కార్యక్రమాలు పేదలకు ఆరోగ్యశ్రీ, 104,108 అంబులెన్స్ విద్యార్థులకు ఫీసు రియాంబర్స్మెంట్ పొడు భూములను హక్కు కల్ప ఘనత కాంగ్రెస్ దేన్నరు ప్రభుత్వంలో అప్పటి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గారిబ్ అటవో దేశ్‌కి బచావో పేరు మీద ఇల్లు లేని ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లను పంచిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వనికే దక్కుతుందని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో మండల పరిధిలో లో హోల్టేజ్ సమస్య ఉంటే పిల్లిగుండ్లలో సబ్ స్టేషన్ ఏర్పాటు ఘనత కూడా వారిదే నని అందుకే అలాంటి పాలన రావాలంటే వికారాబాద్ ఎమ్మెల్యే ప్రసాద్ కుమార్ నీ బరి మెజారిటీతో గెలిపించాలని అయన ఓ ప్రకటనలో తెలిపారు

## కాంగ్రెస్‌లో చేరిన మారేపల్లి తండా వాసులు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నాయకులు



పెద్దేముల్ 05, (మనం న్యూస్): పెద్దేముల్ మండల పరిధిలోని మారేపల్లి తాండ కు చెందిన బిఆర్ఎస్ నాయకులకు ఎం వెంకటేష్, వి పవన్, ఎం మోహన్ లాల్, గోపాల్, దార సింగ్, భీంసిగ్, తులసిరామ్, రూప్ సింగ్, విజయ్.లు టిపిసిసి ప్రధాన కార్యదర్శి జెడ్పీటీసీ ధారసింగ్, కందనెల్లీ మధు సుదన్ రెడ్డి, మజి మండల అధ్యక్షులు ఎస్ నారాయణ రెడ్డి. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ఆచరణకు సాధ్యం కానీ హామీల పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్న బిఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో ఓటమి ఖాయమన్నారు. మారేపల్లి తండా నుండి కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డికి భారీ మెజారిటీని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మంబాపూర్ సీనియర్ నాయకుడు బుగ్గయ్య. తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్‌లో అకస్మాత్తుగా ఎన్నికల పరిశీలక బృందం



బషీరాబాద్, నవంబర్ 06, (మనం న్యూస్): ఎన్నికల పరిశీలకుడు రత్నాకర్ మరియు వారి బృందం బషీరాబాద్ మండలంలోని అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టులైన నావంగి, ఇందర్ చెడు మరియు మైల్వార్ చెక్పోస్టు లను తనిఖీ చేయడం. జరిగినది ఎన్నికలు ప్రశాంతమైన వా తావరణంలో జరగడానికి అన్ని విధాలుగా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టులలో ఎలాంటి అక్రమంగా మద్యము డబ్బు సరఫరా కాకుండా కట్టుదిట్టంగా వాహనాలు తనిఖీలు చేయాలని సూచించారు. డబ్బులు మద్యం తరలిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉం టే ఉన్నతాధికారులకు వెంటనే సమాచారం చేరవేయాలని సూ చించారు. ఇట్టి తనిఖీ కార్యక్రమంలో తాండూర్ రూరల్ సీఐ రాంబాబు, బషీరాబాద్ మండల ఎస్సై వేణుగోపాల్ గౌడ్ మరి యు మండల ఎంపీఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ముసుగులో వందల కోట్లు కొల్లగొట్టిన మంత్రి

- ఉద్యమకారులు గేటు బయట... ద్రోహులు మంత్రి పక్కన
- 9 సం.ల అవినీతిపై మంత్రి జగదీష్‌రెడ్డి చర్చకు సిద్దమా ?
- బహుజనులు రాజ్యాధికార దిశగా అడుగులు
- తెలంగాణ పోరాటంలో మమ్ములను చూసి ఎద్దేవా చేసిన వ్యక్తులకే పదవులు
- రాబోయే రోజుల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల నుండి మరికొందరు బిఎస్పీలోకి
- విలేకరుల సమావేశంలో బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్



సూర్యాపేట, నవంబర్ 05, మనం ప్రతినిధి: గత 9న్నర సంవత్సరాల నుండి సూర్యాపేటను అభివృద్ధి చేశానని, గొప్పలు చెప్పుకునే మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తన బినామీ కాంట్రాక్టర్లతో రూ. వందల కోట్ల ప్రజా ధనాన్ని కొల్లగొట్టాలని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ విమర్శించారు.... ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని, ఆ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, ఉద్యక నాయకుడు మాజీ కౌన్సిలర్ గండూరి రమేష్, తోపాటు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఇతర పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు, బహుజన్ సమాజ్‌వాది పార్టీ లో వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మంత్రి జగదీష్‌రెడ్డి ప్రలోభాల కు గురి చేసిన అక్రమకేసులు బనాయిస్తామంటు బెదిరింపులకు లెక్క చే యకుండా బహుజన వాదాన్ని బలోపేతం చేయడానికి ముందుకు రావ డం జరిగిందని అన్నారు. మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉద్యమంలో తనతోపాటు అడుగులు వేసిన సహచరులను ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతరులను అందలమెక్కించారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటిసారి మంత్రి బరిలో దిగినపుడు కనీసం పోటీ చేయడానికి ఖర్చులకు లేకపోతే ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కం ఆర్థిక సాయం అందజేసి, గెలిపించిన విషయం మర్చిపోయారని గుర్తుచేశారు. పంక్షేమ పథకాలు, అభివృద్ధి పేరా మాటలు చెప్పి ఇంకేంతకామ మోసం చేస్తారని ప్రజలు అన్ని గమనిస్తు ఉన్నారని అన్నారు. ఇంటిగ్రేటేడ్ మార్కెట్ నిర్మాణం ద్వారా మార్కెట్ వ్యాపారులకు ఏలాంటి లాభంలేదని, మెడికల్ కళాశాల బ్లూప్రింట్‌ను మార్చి రూ. 500 కోట్లలో కేవలం రూ. 125 కోట్లుమాత్రమే ఖర్చు చేసిందినిజం కాదా. మిగిలిన సొమ్ముతో హైదారాబాద్‌లో ఫామ్ హౌజ్ నిర్మించుకున్నారని పేర్కొన్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీతో పాటు బిజెపి , కాంగ్రెస్‌ల లోని ఆవర్గం, ఈ వర్గం నేతలు తనతో టచ్‌లో ఉన్నారని, రాబోయే రోజుల్లో బిఎస్పీ రావడం ఖాయమని జోస్యం చెప్పారు. కోట్ల రూపాయాలు, మంత్రి వెనుక ఉంటే లక్షల మంది బహుజనుల తనవెంట నడుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు వట్టె రేణుక, ధరావత్ నీలాబాయి, లింగానాయక్, సర్పంచ్ మల్లయ్య, బాణాల విజయ్, అంతటి రమేష్, కవిత, శ్రీను, ఎంపిటిసి ఇందిర, అక్బర్, చాంద్‌పాషా, సైదులు, అంజయ్య, శ్రీధర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేదు: పావని కృపాకర్

అధికార బిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించకపోగ కనీసం ప్రజాప్రతినిధులను గుర్తించకపోవడంతో ఆ పార్టీ ఇమడలేక బిఎస్పీలో చేరుతున్నట్లు 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ తెలిపారు. ప్రజా బలం లేని నాయకులకు పదవులు కట్టబెట్టడం ఆనవాయితిగా ఆ పార్టీలో మారిందని ఎద్దేవా చేశారు. తమ వార్డుకు చెందిన ఓ మహిళా టీచర్‌ను ఓ జడ్పీటిసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పలుమార్లు మంత్రి దృష్టికి తీసుకోచ్చిన పెడచెవిన పెట్టాడని అన్నారు. దీంతో మంత్రికి మహిళలపట్ల ఏలాంటి గౌరవం ఉందో తెలుస్తుందని పేర్కొన్నారు. బహుజన బిడ్డ వట్టె జానయ్యకు మద్దతు తెలిపి గెలిపించుకుంటామని చెప్పారు.



### అన్నా అని వెంట తిరిగిన నాకే సున్నం పెట్టాడు : ఉద్యమకారుడు రమేష్

2001 నుండి తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ఏర్పాటు కొరకు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి పోరాటం చేసిన తనను వెంట తిప్పుకుని, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉద్యమ కాలంలో పోరాటం చేసిన వారికి కనీసం గౌరవం ఇవ్వకుండా అగౌరవ పరిచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. కౌన్సిలర్‌గా అధికార బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నేను కౌన్సిల్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే తనను తిరుగుబాటు దారుడని ముద్ర వేశారని, కొంతమంది నాయకుల చెప్పుడు మాటలు విని 2019లో కౌన్సిలర్‌గా పార్టీ నుండి బిఫామ్ ఇవ్వకుండా అవమాన పరిచాడని, అంతేకాకుండా ఎలాగైనా తనను ఓడగొట్టాలని ఎన్ని నిర్బందాలు చేసిన వార్డు ప్రజలు గుండెల్లో పెట్టుకుని స్వతంత్ర్య అభ్యర్థిగా తన సతిమణి రాధికని గెలిపించి కౌన్సిల్‌కు పంపారని తెలిపారు. ప్రతిది డబ్బుతో కొనలేరనే విషయాన్ని మంత్రి గుర్తు పెట్టుకోవాలన్నారు. సూర్యాపేట అసెంబ్లీకి పోటి చేసేందుకు 50 సం. ల తర్వాత బిసి బిడ్డ జానయ్య యాదవ్‌కు బిఎస్పీ నుండి అవకాశం కల్పించిందని, రాజకీయాలకు కులమతాలకు అతీతంగా బిసిలంతా ఏకమై జానయ్య గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

### బిఎస్పీకి మద్దతు తెలిపిన టైలర్స్ అసోసియేషన్

పట్టణంలోని టైలర్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కేంద్రంలోని జిఎస్వీ ఫంక్షన్ హాలులో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్‌కు మద్దతు ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ మాటాడుతూ..... టైలర్లు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని బహుజన బిడ్డగా తనను గెలిపిస్తే ప్రత్యేకంగా నిధులను కేటాయించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

## నియోజవర్గ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం



సూర్యాపేట టౌన్, నవంర్ 05, మనం న్యూస్: సూర్యాపేట నియోజకవర్గం అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. ఆదివారం చివ్వెంల మండలం పరిధిలోని పలు గ్రామాలలో ఇంటింటికి బిజెపి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రోజురోజుకు బిజెపి పై ప్రజల్లో మద్దతు పెరుగుతుందని, బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని, మంత్రి అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లను పంపిణి చేయలేక పోయారని, ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకే చెందుతున్నాయని, అర్హత ఉన్న నిజమైన లబిదారులకు ఆ ఫలాలు అందడంలేదని విమర్శించారు. రాష్ట్రంలో సిఎం కేసిఆర్‌కు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు, సంక్షేమం గుర్తుకు వస్తాయన్నారు. రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదని, కేసిఆర్ ప్రభుత్వాన్ని ఊడగొట్టడానికి ప్రజలంతా కంకణ బద్దులుగా ఉన్నారని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తుందని, ప్రధాని మోడీ పేదల సంక్షేమం, సాధికారత కొరకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే రైతులకు ప్రధానమంత్రి భారతీయ జన ఉర్వరిక్ పారి మోజన అనే పథకం ద్వారా ఎకరాకు రెండు బస్తాల కాంప్లెక్స్ ఎరువులు, రెండు బస్తాల యూరియాను ఉచితంగా అందజేస్తుందన్నారు. చివ్వెంల, ఆత్మకూర్ ఎస్ మండలాలు, సూర్యాపేట పట్టణంలోని 14వ వార్డు కు చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు సంకినేని సమక్షంలో బిజెపి కండువ కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సైనికుల్లా పని చేయాలి

- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్, నవంబర్ 5, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ గెలుపు యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఎంపీ ఉత్తమ్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ కార్యదర్శులకు నియామక పత్రాలందజేశారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శిగా ఆకుల నరేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బత్తిని వీరబాబు, ఉపాధ్యక్షుడిగా గంధం గుర్వయ్య, యరగాని సతీష్‌లను నియమించి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్, ఐఎన్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, ఈడుగంటి సుబ్బారావు, యరగాని భిక్షం, గడ్డం నాగయ్య,నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ్‌కు రాజకీయ సన్యాసం తప్పదు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ శ్రేణులు



హుజూర్‌నగర్, నవంబర్5, మనం న్యూస్: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇవే చివరి ఎన్నికలని ఈ ఎన్నికల్లో ఉత్తమ్‌కు రాజకీయ సన్యాసం తప్పదని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు డా. గట్టు శ్రీకాంత్‌రెడ్డి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరి ఆదివారం హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కార్యాలయంలో తన శ్రేణులను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేర్పించారు. బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జ్ వేముల శేఖర్‌రెడ్డి, ముఖ్యనాయకులు ముసుకుల చంద్రారెడ్డి, మందా వెంకటేశ్వర్లు, అన్నెపంగు అబ్బాస్, గంధం సతీష్, చిత్తలూరి సోమయ్య, ముసంగి శ్రీను, విజయరెడ్డి, పులి నర్సింహ, బాబు, నాగేశ్వర్‌రావు, మల్లేశ్వరమ్మ, మర్యదాసు, ధనమూర్తి, గుండు శ్రీను, వారి అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గట్టు శ్రీకాంత్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాద్, డా. గట్టు శ్రీకాంత్‌రెడ్డిలు మాట్లాడుతూ.... హుజూర్‌నగర్‌లో నియోజకవర్గంలో నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో గత 30సంవత్సరాల కాలంలో జరగని వేల కోట్ల రూపాలయ అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని హుజూర్‌నగర్‌లో ఎమ్మెల్యే సైదిరెడ్డి 2వ విజయం సాధించడం ఖాయమన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీతిమాలిన దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హుజూర్‌నగర్-కోదాడ ప్రజలు ఉత్తమ్ ఆది దంపతులకు రాజకీయ వీడ్కోలు పలికేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు





గరిడేపల్లి, నవంబర్ 5, మనం న్యూస్: మండల పరిధిలోని మంగాపురం తండా గ్రామానికి చెందిన 40బీఆర్ఎస్ పార్టీ కుటుంబాలు ఆదివారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారందరికి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ.... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో పథకాలను ప్రజల్లోకి విస్తృత్తంగా తీసుకెళ్ళాలన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సందీప్, గుండు రామాంజి, శంభయ్య, పేరబోయిన వెంకటేశ్వర్లు, బత్తిని అంజయ్య, యలమంచ్చయ్య, నాగరాజు, ప్రసాద్, అశోక్, సతీష్; చిన్నసైదులు, నర్సింహరావు, నాగరాజు, వెంకయ్య, అడవిరాములు, సైదులు, బానుప్రకాష్, నర్సింహరావు, చంద్రయ్య, అంజయ్య, సక్కు, వినయ్, గోపి, వెంకన్న, గురుస్వామి, రామయ్య, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు. హుజూర్‌నగర్‌లో.... మున్సిపల్ పరిధిలోని 18వ వార్డుకు చెందిన 20కుటుంబాలు బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి బంటు సైదులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో షేక్. ఫరీద్, గుండు దశరథ, అలవాల సతీష్, శ్రీనివాస్, నర్సింహరావు, బాషా, జానీపాషా, సుధీర్, రమా, నలిని, లక్ష్మి, నాగమణి, యశ్విన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- గూడెం, తండాలను గ్రామపంచాయితీలుగా చేశాం
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, నవంబర్ 5, మనంన్యూస్ః గిరిజనులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం గిరిజన ఆత్మీ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ.... గిరిజనులను ఓటు బ్యాంక్‌గా వాడుకున్న రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్పాలని గూడెంలను, తండాను గ్రామపంచాయితీలుగా మార్చి గిరిజనులకు స్వతంత్ర పాలన హక్కును కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. తండాల్లో నూతన గ్రామపంచాయితీ భవనాలు, నియోజకవర్గ కేంద్రంలో గిరిజన బంజార్ భవన్, మఠంపల్లి రైల్వేస్టేషన్‌కు గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీ సంత్ సేవాలాల్ పేరును పెట్టుకున్నామన్నారు. గిరిజనులకు హైదరాబాద్‌లో బంజార భవన్, 10శాతం రిజర్వేషన్ అమలు, పోడు భూములకు పట్టాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం



దే అన్నారు. బీఆర్ఎస్‌తో గిరిజనులకు న్యాయం జరుగుతుందని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గిరిజనులు అండగా ఉండాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి కొండనాయక్, జెడ్పీటీసీ బానోత్ జగన్‌నాయక్, గిరిజన సంఘం నాయకులు డా. రమణనాయక్, డా. గట్టు శ్రీకాంత్‌రెడ్డి, నగేష్‌రాథోడ్, ధరావత్ నవీన్‌నాయక్, భూక్య చంద్రమౌళి, వెంకటేశ్వర్‌నాయక్, గుగులోత్ కృష్ణనాయక్, రవీందర్‌నాయక్, మోహన్‌రావునాయక్; మణికంఠ, బాబు నాయక్, భాషానాయక్, బాలాజీనాయక్, తులస్యానాయక్, నగేష్‌నాయక్, లాలు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారనే బీఆర్ఎస్ నుండి సస్పెండ్

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 05, మనం న్యూస్ : మండల ఎంపిపి గుత్త ఉమాదేవి, ఆమె భర్త ప్రేమ్‌చందర్‌లు బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున బిఆర్ఎస్ పార్టీ నుండి ఆరు సంవత్సరాల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి సస్పెండ్ పత్రాన్ని పంపినట్లు తెలిపారు.

## ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా రాజు నాయక్



తిరుమలగిరి, నవంబర్ 05, మనం న్యూస్: మండల కేంద్రానికి చెందిన రాజు నాయక్‌ను కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా నియమిస్తు ఆదివారం ఆ పార్టీ అధిష్టానం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లాఅధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌లు గుర్తించి పార్టీ పట్ల అంకితబావంతో పని చేసిన తనకు పదవి బాధ్యతలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుపుకై కృషి చేస్తానని, నిబద్ధతో పని చేసి పార్టీలో గుర్తింపు తెచ్చుకుంటానన్నారు. అనతంతరం పలువురు రాజును శాలువతో సన్మానించి శుభకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్‌లోకి చేరికలు



తిరులమలగిరి, నవంబర్ 05, మనం న్యూస్: అడ్డగూడూర్ మండలం జానకీ పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆధ్వర్యంలో పట్టణంలోని క్యాంపు కార్యాయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీ కండువ కప్పి సాదనంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో చింత నరేష్, యాదగిరి, గణేశ్, శంకర్, సోమనర్సయ్య, దశరథ, దేవి ప్రసాద్, మహేష్, తిరులమలేష్, బాబు, వెంకటయ్య, వీరయ్య, నాగర్జున, సురేష్, జితేందర్, రాకేష్, సురేష్, పరుషురాములు, నవీన్, దీనేష్, తదితరులు ఉన్నారు.

## సిఎం కేసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర్చలేదు



సూర్యాపేట టౌన్, నవంబర్ 05, మనం న్యూస్: సిఎం కేసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీలను నేరవేర్చలేదని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వర్రావు ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్‌లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలకు సిఎం కేసిఆర్ నిత్యం తన మద్దతును ప్రకటిస్తు అండగా నిలిచారని, గడిచిన పది సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తు ప్రజా సమస్యలను విస్మరించారని పేర్కొన్నారు. ప్రజా పంథా పార్టీ గత కొన్నెళ్లుగా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తు వస్తుందని, ఇక ముందు కూడా ప్రజలకు అండగా ఉంటు వారి సమస్యల పరిష్కారానికి శ్రమిస్తుందని, తమ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా కొత్తపల్లి రేణుకను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా పంథా పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎర్ర అఖిల్, పేర్ల నాగయ్య, లక్ష్మయ్య, చంద్ర కళ, రాంజీ, వీరబాబు, నాగమ్మ, భవాని, గౌరమ్మ, పద్మ తదితరులు పాల్గోన్నారు.

## అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓటేయండి



సూర్యాపేట టౌన్, నవంబర్ 05 మనం న్యూస్: నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పేదల సంక్షేమాన్ని చూసి ప్రజలు బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. ఆదివారం పట్టణంలోని 10, 12వ వార్డులలో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశ పెడుతున్న పథకాలలో ప్రతి ఇంటికి ఎదోఒక సంక్షేమ పథకం అందుతుందని, రాష్ట్రం ఏర్పడకముందు గ్రామాలు, పట్టణాలు ఎలా ఉన్నాయో గుర్తించాలని, కోరారు. మిషన్ భగీరథతో ఇంటింటికి స్వచ్ఛమైన నీరును అందించి నీటి గోసను తీర్చింది బిఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు. గడపగడపకు వృద్దులను ఆత్మీయంగా పలకరిస్తు, యువతకు దిశనిర్దేశం చేస్తు బిఆర్ఎస్ మ్యానిఫేస్టోను వివరిస్తు ముందుకుసాగారు. అనంతరం పిల్లల మర్రి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పాలేరు గడ్డపై కాషాయ జండా ఎగరటం ఖాయం

- పాలేరు బిజెపి అభ్యర్థి నున్నా రవికుమార్



తిరుమలాయపాలెం, నవంబర్ 05, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాధనాన్ని ప్రాజెక్టుల పేరుతో దండుకుంటున్నారని రాష్ట్రంలో దేశంలో బిజెపి ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని బిజెపి పార్టీ అభ్యర్థి నున్నా రవికుమార్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అధిష్టానం నా మీద ఎంతో నమ్మకంతో పాలేరు టికెట్ కేటాయించినందుకు బిజెపి అధిష్టానానికి రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రపంచ దేశాలనే భారతదేశాన్ని మేకిన్ ఇండియాపేరుతో ఆధునిక సంస్థలను నెలకొల్పి యువతకు ఎన్నో అవకాశాలు కల్పించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి వేలకోట్ల రూపాయలు అభివృద్ధి కేటాయించిన వేల కోట్లు రూపాయలు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన కెసిఆర్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రైతులకు పేద ప్రజలకు న్యాయం జరగాలంటే బిజెపి ప్రభుత్వం ఆదరించాలని కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రలోభాలకు లొంగకుండా యువతీ యువకులు కాషాయ జెండాను ఆదరించి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు పాలేరులో బిజెపి కాషా జండా ఎగరటం ఖాయమని ఆయన అన్నారు.

## తెలంగాణలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యం

- తెలంగాణలో అరాచక పాలన అంతానికి సమయం ఆసన్నమైంది
- ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రతి గుండె పరితపిస్తోంది
- బూత్ కమిటీ సమావేశంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తిరుమలాయపాలెం, నవంబర్ 05, (మనం న్యూస్): తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చేందుకు తెలంగాణ ప్రతిబిడ్డ గుండె పరితపిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో అధికరంలో ఉన్న కేసీఆర్ అరాచక పాలన అంతానికి సమయం ఆసన్నమైందని మాజీ పార్లమెంట్ సభ్యులు పాలేరు నియోజవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని మాదిరిపురం స్టేజిలో జరిగిన బూత్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పొంగులేటి తుమ్మల పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తెలంగాణ ప్రతి బిడ్డ గుండె పరితప్పిస్తుందని అన్నారు. ప్రతి బూత్ సభ్యులు సమయం తక్కువ ఉండటంతో ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని మోసం చేసి రాష్ట్రంలో కొనసాగుతున్న రాచక పాలనకు సాగనంపాలని కేసీఆర్ని గద్దె దించేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై 25 రోజులు కష్టపడాలని అన్నారు. పాలేరులో కాంగ్రెస్ హస్తం మీద గెలిచి బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న కందాళ ఉపేందర్ రెడ్డి ఐదు సంవత్సరాల కాలంలో తట్టెడు మట్టి కూడా పాలేరులో పోయలేదని ఆ విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు చావా శ్రీరామకృష్ణ రామ సహాయం నరేష్ రెడ్డి పార్లమెంటు ఇన్చార్జి రెహనా బేగం రాష్ట్ర నాయకులు స్వర్ణకుమారి జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ రామ్ రెడ్డి చరణ్ రెడ్డి మండల పరిషత్ వైస్ ఎంపీపీ బుద్ధ వంశీకృష్ణ గంద్ర గోపాలరావు న్యాయవాదులు నిరంజన్ రెడ్డి అరవింద్ రెడ్డి వీర కుమార్ ఇస్లావత్ ఎంటెక్ రవి ఇస్లావత్ నరేష్ బా నోత్ రమేష్ ఇస్లావత్ నాగేష్ సిలబద్ రాజేందర్ ఇస్లావత్ మోహన్ ఇస్లావత్ రాందాస్ సర్పంచులు బైరి మౌనిక మహేష్ పోలే పొంగు సంజీవులు బోడపట్ల సునీత నరసయ్య పుల్లూరి యాకమ్మ నాగరాజు బొబ్బిలి భరత్ చంద్ర ఎంపీటీసీలు గుగ్గిళ్ళ అంబేద్కర్ పాపా నాయక్ గోళ్ళ లింగయ్య దొడ్డ గురవయ్య జాల కిరణ్ గుగులోత్ వీరన్న చామకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పాలకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి బీజేపీ లక్ష్యం



తొర్రూరు నవంబర్ 05, (మనం న్యూస్): బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి గెలుపు కోరుతూ ఈరోజు తొర్రూరు పట్టణంలో 1,2,3,4 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈప్రచారంలో బీజేపీ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి తనయుడు లేగా వెంకట్ రెడ్డి మరియు కూతురు బద్దం స్రుజనా రెడ్డిలు పాల్గొని తండ్రి గెలుపు కోసం విస్తృత ప్రచారం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి శూన్యం అని, బీజేపీ తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యం అని తెలిపారు. తొర్రూరు పట్టణంలో వంద పడుకల ఆసుపత్రి, రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఎస్టీవో కార్యాలయం, మినీ ట్యాంక్ బండ్,మినీ స్టేడియం ఫైర్ స్టేషన్ వంటి హామీలు ఇచ్చిన ఎర్రబెల్లి దయాకర్ రావు వాటిని నెరవేర్చలేదని, మళ్ళీ ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని ఎద్దేవా చేశారు. స్థానికుడైన లేగా రాం మోహన్ రెడ్డి నీ ఆశీర్వదించి స్థానికేతరులైన బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను పాలకుర్తి నుండి తరిమి కొట్టాలని కోరారు. బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి 15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్,ఎస్సీ మోర్చా మహబూబాద్ పార్లమెంటు ఇంచార్జ్ అలిసేరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, జలగం రవి, గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్, పప్పుశెట్టి సంతోష్, సిహెచ్. విజయ్ కుమార్, నూకల నవీన్, శివసాయి, శ్రీనాథ్, గంధం రాజు, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

# చేతగాని కాంగ్రెస్ వల్లనే సింగరేణిలో కేంద్రానికి వాటా

- 'సింగరేణి' తెలంగాణ ఆస్తి
- దేశంలో ప్రజలు పరిణితి చెందాలి
- నేనే వనమాను పోటీలో ఉండమని చెప్పా
- కొత్తగూడెం సభలో గులాబీ దళపతి కేసీఆర్



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 05, (మనం ప్రతినిధి): చేతగాని కాంగ్రెస్ పాలన వల్లనే నూటికి నూరు శాతం తెలంగాణ ఆస్తిగా ఉన్న సింగరేణిలో కేంద్ర ప్రభుత్వ వాటా 49 శాతంగా ఉండిపోయిందని గులాబీ దళపతి కేసీఆర్ ఆరోపించారు. ఆదివారం కొత్తగూడెం నియోజకవర్గలో బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ప్రస్తుత ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గెలుపుకోసం నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభలో' కెసిఆర్ పాల్గొని ప్రసంగించారు. సింగరేణి సంస్థ తెలంగాణ కొంగుబంగారమని వందకు వంద శాతం అది తెలంగాణ ఆస్తి అని , 30, 40 సంవత్సరాలుగా తెచ్చిన అప్పులు తిరిగి చెల్లించలేక, కాంగ్రెస్ 49 శాతం వాటాను కేంద్రానికి అప్పనంగా కట్టబెట్టారని గులాబీ దళపతి కేసీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాగానే కార్మికులకు మూడు శాతం తెలంగాణ స్టేట్ ఇంక్రిమెంట్ ఇచ్చామని గులాబీ బాస్ గుర్తు చేశారు. తెలంగాణ సిద్ధించకముందు 11 వేల కోట్ల టర్నోవర్ ఉన్న సింగరేణి సంస్థను తెలంగాణ సిద్ధించిన అనంతరం 33 వేల కోట్ల టర్న్ వరకు తీసుకొచ్చామని గులాబీ బాస్ తెలిపారు. సింగరేణి సంస్థ 419 కోట్ల లాభాలలో గతంలో ఉంటే, తెలంగాణ అనంతరం 2184 కోట్ల లాభాలలో సింగరేణి సంస్థను నడిపిస్తున్నామని కెసిఆర్ తెలిపారు. సింగరేణి లాభాలలో గతంలో 60 నుండి 70 కోట్ల మధ్య కార్మికులకు చెల్లిస్తే, ప్రస్తుతం సింగరేణి లాభాలను కార్మికులకు ఉద్యోగులకు 700 కోట్ల రూపాయలు చెల్లించామని ఇది సత్యమని కేసీఆర్ తెలిపారు. గతంలో సింగరేణి సంస్థలో తెలంగాణ రాకపూర్వం 6400 ఉద్యోగాలు వేస్తే, తెలంగాణ వచ్చిన తర్వాత 19, 643 ఉద్యోగాలు వచ్చాయని సింగరేణి సంస్థ నూతనంగా యువ కార్మికులతో కళకళలాడుతుందని కేసీఆర్ తెలిపారు.

### డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టిందే సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు

డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టిందే సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ అనుబంధ సంఘాలని కెసిఆర్ ఆరోపించారు. బిఆర్ఎస్ వచ్చిన తర్వాతనే డిపెండెంట్ ఉద్యోగాలు పునరుద్ధరించామని కెసిఆర్ తెలిపారు. సింగరేణి సంస్థలు 15 వేల 256 మంది డిపెండెంట్‌లకు ఉద్యోగం ఇచ్చినట్లు కేసీఆర్ తెలిపారు. గతంలో సింగరేణి కార్మికులు మరణించినట్లయితే ఒకలక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకునే వారని, నేడు తెలంగాణ ఆవిర్భవించిన అనంతరం 10 లక్షల రూపాయలు చెల్లిస్తున్నామని కెసిఆర్ తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాలు తీసుకోన్నట్లయితే 25 లక్షల రూపాయలు చెల్లిస్తున్నామని కెసిఆర్ తెలిపారు. ఇంటి రుణం కోసం కార్మికులు తీసుకున్న 10 లక్షల రూపాయల రుణానికి వడ్డీ లేకుండా సింగరేణి సంస్థ చెల్లిస్తుందని కేసీఆర్ తెలిపారు. సింగరేణి స్థలాలలో నివాసముంటున్న 22 వేల మంది ప్రజలకు జిఓ 76 ద్వారా ఇళ్లపట్టాలి ఇవ్వటం జరిగిందని కేసీఆర్ తెలిపారు. సింగరేణి సంస్థలు ఒక బొగ్గు ఉత్పత్తి కాకుండా గోదావరి ఒడ్డున ఉన్న జైపూర్లో పవర్ ప్లాంట్ పెట్టుకుని విద్యుత్తును ఉత్పత్తి చేసుకుంటున్నామని కెసిఆర్ తెలిపారు. సింగరేణి సంస్థను దేశంలోనే నెంబర్ వన్ సంస్థగా తీర్చిదిద్దుతున్నామని కేసీఆర్ తెలిపారు.

### కరెంటు తయారయ్యే కొత్తగూడెంలోనే కరెంటు కోతలు

కరెంటు తయారయ్యే కొత్తగూడెంలోనే గతంలో కరెంటు కోతలు ఉండేవని కెసిఆర్ తెలిపారు. 50 సంవత్సరాలు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు వలసలు తప్ప అభివృద్ధి ఏమీ లేదని కేసీఆర్ విమర్శించారు. గత పాలనలో పెన్షన్స్ ఇస్తే 40 రూపాయలు 70 రూపాయలు రెండు వందల రూపాయలే ఉండేదని,నేడు 2 రూపాయలు గౌరవంగా ఇచ్చుకుంటున్నామని కేసీఆర్ తెలిపారు. ఏ బాధలో ఏమో గాని ముందుగా కరెంటు బాధలను తొలగించుకుందామని, బిఆర్ఎస్ కంకణం కట్టుకుందని, ప్రస్తుతం 24 గంటలు కరెంటు తీర్చుకునే రాష్ట్రంగా భారతదేశంలోనే తెలంగాణ ఉందని కేసీఆర్ గుర్తు చేశారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ద్వారా 4 మెగావాట్లు విద్యుత్తు ఉత్పత్తి తో తెలంగాణకు సమృద్ధిగా విద్యుత్తు లభిస్తుందని కేసీఆర్ తెలిపారు. ఏజెన్సీ జిల్లాగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెంలో మెడికల్ కాలేజీ వచ్చిందని సుమారు 60, 70 మంది డాక్టర్లు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని, అధునాతన వైద్య చికిత్సలు సైతం జిల్లా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, గతంలో కిడ్నీ పేషంట్లకు డయాలసిస్ చేయించుకుంటామంటే, హైదరాబాదు లాంటి నగరాలకు పోవాల్సి వచ్చేది కానీ నేడు కొత్తగూడెం జిల్లాలోని డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేసుకున్నామని కేసీఆర్ తెలిపారు.

### భూగర్భ జలాల్లో తెలంగాణ నెంబర్ ఒన్..

భూగర్భ జలాల్లో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని అది నేను చెప్పే మాట కాదని కేంద్రమే ప్రకటించిందని, గతంలో తెలంగాణలో 700, 800 ఫీట్లు బోర్లు వేస్తే కానీ నీళ్లు పడే కాదని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం సిద్ధించిన తర్వాత తెలంగాణ గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ అయ్యిందని కేంద్రమే చెప్పిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ గ్రౌండ్ వాటర్ 739 టీఎంసీలుగా ఉందని కేంద్రం నివేదిక ఇచ్చిందని, ఇది నాగార్జున సాగర్ నిల్వకు రెండింతలని కేసీఆర్ తెలిపారు. గోదావరిలో కొబ్బరికాయలు కొట్టడం రెండు మూడు పైసలు వేయడం తప్పనిచ్చి ఆ నీటిని మనం అనుభవించలేదని ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీతారామ ప్రాజెక్టును మనం ఏర్పాటు చేసుకున్నామని త్వరలో ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని కేసీఆర్ తెలిపారు. గతంలో ఏదైనా చిన్న హోటల్ పెట్టుకుంటే వెయ్యి రూపాయలు గిరాకీ వస్తే 15 వందల రూపాయలు కరెంట్ బిల్లు వచ్చేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని కెసిఆర్ తెలిపారు.

### వనమాను నేనే పోటీలో ఉంచా ...

మంచి మనిషి సీనియర్ శాసనసభ్యులు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును తానే పోటీలో ఉంచానని ఆయనను కొత్తగూడెం ప్రజలు గెలిపించాలని గులాబీ బాస్ కోరారు. వనమా వెంకటేశ్వరరావు వయసు మీద పడినప్పటికీ, యువకుడిలా చలాకీగా అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తారని, తనను కలిసినప్పుడల్లా ఆయన వ్యక్తిగత విషయాలు మాట్లాడకుండా కేవలం కొత్తగూడా అభివృద్ధి కోసమే మాట్లాడతారని కెసిఆర్ తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వనమా హాయంలో కొత్తగూడెం పాల్వంచ పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, సెంట్రల్ లైటింగ్, రోడ్లు, మంచినీటి సదుపాయం తదితర అభివృద్ధి పనులు బ్రహ్మాండంగా ఉన్నాయని కేసీఆర్ తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో ప్రవహిస్తున్న ముర్రేడు వాగు ప్రతి వర్షాకాలంలో కోతకు గురవుతున్న నేపథ్యంలో వనమా కోరిక మేరకు తాను నిధులు మంజూరు చేసినట్లు కేసీఆర్ తెలిపారు.

### పథకాలలో తెలంగాణే మిన్న

దేశంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ మిన్నగా ఉందని, దళిత బంధు బీసీ బంధు రైతుబంధు రైతు బీమా తదితర పథకాలన్నీ తెలంగాణలోనే అమలు అవుతున్నాయని కేసీఆర్ గుర్తు చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేశామని అన్ని పాఠశాలలను కళాశాలలుగా అభివృద్ధి చేశామని ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నత స్థాయిలోకి వెళుతున్నారని కేసీఆర్ తెలిపారు. ఈ సభలో ఎంపీలు నామా నాగేశ్వరరావు,వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, పినపాక ఎమ్మెల్యే భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగ కాంతారావు, ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్చార్జి కోనేరు సత్యనారాయణ చిన్ని, కోనేరు పూర్ణచంద్రరావు అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అరాచకాలను ప్రోత్సహిస్తే మనుగడ సాగించలేరు

- ఖమ్మం దాహార్తి తీర్చింది నే నే
- ఎవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసు
- మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, నవంబర్ 05, (మనం బ్యూరో): రాజకీయాల్లో అరాచకాలను ప్రోత్సహించిన మనుగడ సాగించలేరని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని 23వ డివిజన్ హరివిల్లు అపార్ట్మెంట్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఖమ్మం నగరంలో అరాచకం రాజ్యమేలుతోందని, ఇలాంటి అరాచకాలను ప్రోత్సాహించిన నాయకులెవరూ మనుగడ సాగించిన చరిత్ర లేదని అన్నారు. నేను చేసిన అభివృద్ధిని తాను చేసినట్లు అబద్ధపు ప్రచారాలు చేసుకునే స్థాయికి పువ్వాడ దిగజారారని అన్నారు. ఎవరి చరిత్ర ఏమిటనేది ఖమ్మం ప్రజలకు తెలుసునని, అతనేదో నా కాలంలో ట్యాంకులు అయన కాలంలో ట్యాపులు అంటూ చెప్పుకుంటున్నారని, అసలు అయన తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు కాలంలోనే ట్యాంకులతో నీళ్ళు తెచ్చుకునే పరిస్థితి ఉండేదన్నారు. తాను ఖమ్మం ఎమ్మెల్యే అయ్యాకనే దానవాయి గూడెం, పుట్టకోట వాటర్ ఫిల్టర్ బెడ్ నిర్మించి ఖమ్మం ప్రజల దాహార్తిని తీర్చడానికి కృషి చేశానని తెలిపారు. నాపై విమర్శలు చేసినాయన అప్పుడు యెక్కడ వున్నాడో కూడా తెలియదని ఎద్దేవా చేశారు. ఖమ్మంలో సుపరిపాలన రావాలంటే కాంగ్రెస్‌నే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ చావా నారాయణ రావు,ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ నాయకురాలు అమర్జాన్, కొంగర జ్యోతీర్మయి, తన్నీరు విష్ణుమూర్తి, లాలా, కుమార్, దామోదర్, జక్కంపూడి సుధాకర్, చావా వినోద్ కుమార్ తదితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



45 వ డివిజన్లో...

స్థానిక 45 వ డివిజన్లో తుమ్మల మిత్ర మండలి సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకుడు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, బిజెపి అభిమానుల అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఖమ్మం నగరంలో ప్రస్తుతం అప్రకటిత ఏమర్జెన్సీనడుస్తోందని, మంత్రికి వ్యతిరేఖంగా ఎవరు మాట్లాడినా కేసులు పెట్టి వేధిస్తున్నారని తుమ్మల పేర్కొన్నారు. కేవలం మంత్రికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన పాపానికి సామినేని సాయి గణేష్ అనే యువకున్ని అక్రమ కేసులు పెట్టి వేధించి,అతని ఆత్మ హత్యకు కారణమయ్యారని విమర్శించారు. ఇలాంటి అరాచకాలకు అడ్డుకట్ట వేయాలనే తలంపుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పట్టుబట్టి నన్ను ఖమ్మం పోటీ చేయిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకరమైన సంఘటనలు జరగకుండా చూస్తామని, సాయి గణేష్ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకోండ రాధాకిషోర్, యెర్నేని రామారావు, కార్పొరేటర్లు నాగండ్ల దీపక్ చౌదరి, .దుద్దుకూరి వెంకటేశ్వర రావు, వనం మణికంఠ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం బీఆర్ఎస్ సభ విజయవంతం

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
- జనం స్వచ్ఛంధంగా తండోపతండాలుగా తరలివచ్చారు
- ఇది కొత్తగూడెం చరిత్రలో లిఖించదగింది
- వనమా ఘన విజయం ఖాయమైంది
- ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన వారందరికి పేరుపేరునా కృతజ్ఞతలు




భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 05, (మనం ప్రతినిధి): కొత్తగూడెం 'ప్రజా ఆశీర్వాద సభ'బ్రహ్మాండంగా జరిగింది, దిగ్విజయమైందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. బీఆర్ఎస్ అధ్యక్షులు, మహానేత, తెలంగాణ అభివృద్ధి ప్రధాత, ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును స్వయంగా చూసి, వారి అద్భుతమైన ప్రసంగాన్ని చెవ్వులారా వినాలనే ఆసక్తితో అన్ని వర్గాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారన్నారు. జనం కాలినడకన గుంపులు గుంపులుగా, ద్విచక్ర వాహనాలు,ఆటోలు, ట్రాక్టర్లు, కార్లలో స్వచ్ఛంధంగా సభాస్థలికి వేలాదిగా చేరుకున్నారని ఎంపీ రవిచంద్ర వివరించారు.డప్పులు కొడుతూ,కోలాటం ఆడుతూ, నృత్యాలు చేస్తూ, ఉత్సాహంగా పాల్గొన్నారని ఒక ప్రకటనలో ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు. ఈ సభ కొత్తగూడెం చరిత్రలో లిఖించదగినదని,తాము ఊహించిన దానికంటే కూడా ఎక్కువ సంఖ్యలో తరలివచ్చారని, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారన్నారు. సభాస్థలితో పాటు చుట్టుపక్కల రోడ్లలన్నీ కూడా జనంతో నిండిపోయాయని,జన ప్రభంజనం కనిపించిందన్నారు.మహనీయులు కేసీఆర్ అనర్గళమైన ప్రసంగాన్ని శ్రద్ధగా ఆలకించారని, సానుకూలంగా స్పందించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. సభకు హాజరైన జనాన్ని,ప్రసంగాన్ని శ్రద్ధగా వినడాన్ని చూసి ముఖ్యమంత్రి ఆనందం వ్యక్తం చేస్తూ తనతో పాటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటేశ్వరరావును అభినందించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ సభ ఊహాకందని రీతిలో విజయవంతం కావడంలో తమ పార్టీ అభ్యర్థి వనమా గెలుపు ఖాయమైందని, సుమారు 50 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీ తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.ఈ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన, విజయవంతమయ్యేందుకు సహకరించిన గులాబీ శ్రేణులు, సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, న్యాయవాదులు, మహిళలు, యువత, విద్యార్థులు, పాత్రికేయులు, అన్ని వర్గాల ప్రజలకు ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.ఇదే విధమైన సహకారాన్ని ఇక ముందు, ఎల్లప్పుడూ కూడా తెలియజేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు ప్రజలకు మనవి చేశారు.

## రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం



కురవి, నవంబర్ 05, (మనం న్యూస్): డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి తండాకు రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత రెడ్యానా యక్ కే దక్కుతుందని కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్‌లు అన్నారు. నేడు కురవి మండలంలోని చీమల తండా గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఇంటి ముందు అభివృద్ధి-కంటి ముందు అభ్యర్థి అనే నినాదంతో మనం స్ఫూర్తితో ముందుకు కదిలి రెడ్యానాయక్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సంక్రాంతికి వచ్చే గంగిరెద్దుల మాదిరిగా వస్తున్న వలసవాదులకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూక్య మంగిలాల్, ఉపసర్పం చ్ ధారవత్ వెంకన్న, బిఆర్ఎస్ నేరడ గ్రామ కన్వీనర్ భూక్య చింగ్య నాయక్,నాయకులు భూక్య చింగ్య, భూక్య సుందర్, భూక్య శ్రీ ను, భద్రు, ఈర్యా, హచ్చ, వెంకన్న, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిల్లోనే సుఖ ప్రసవాలు

- డాక్టర్ అర్జున్



గార్ల, నవంబర్ 05, (మనం న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే సుఖ ప్రసవాలు చేయడానికి వందశాతం ప్రయత్నం చేస్తారని అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులకు వేళ్ళి డబ్బులు వృదా చేసుకోవద్దని గార్ల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ అర్జున్ కోరారు. గార్ల మండల కేంద్రంలోని స్థానిక కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో ఆదివారం గిరిజన మహిళ సుఖ ప్రసవం చేసినట్లు డాక్టర్ అర్జున్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పూసల తండా గ్రామానికి చెందిన నిండు గర్భిణీ స్వరూపకు నొప్పులు రావడంతో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందని ఎలాంటి ఇబ్బంది లేకుండా సాధారణ ప్రసవం చేయడంతో పండంటి ఆడ బిడ్డకి జన్మనివ్వడం జరిగిందని తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్వరూప, జయ, వినోద్, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ఈడెన్ గార్డెన్స్‌లో రికార్డుల మోత మోగించిన కోహ్లీ.. ఆ జాబితా ఇదే..

భారత క్రికెట్ మక్కాగా పేరొందిన ఈడెన్ గార్డెన్స్‌లో ఆధునిక క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ రికార్డుల మోత మోగించాడు. 35వ పుట్టినరోజు జరుపుకున్న విరాట్.. భారత బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ వన్డేలలో నెలకొల్పిన 49 సెంచరీల రికార్డుతో పాటు మరిన్నింటినీ తుడిచిపెట్టాడు. బర్త్ డే రోజే సెంచరీ చేయడం నుంచి మొదలుకొని పరిమిత ఓవర్ల క్రికెట్లో యాభై సెంచరీలు పూర్తి చేసిన తొలి క్రికెటర్ వరకూ ఆ రికార్డుల జాబితాను ఇక్కడ చూద్దాం.

### కోహ్లీ ఘనతలు ఇవే..

సౌతాఫ్రికాతో మ్యాచ్లో సెంచరీ చేయడం ద్వారా కోహ్లీ.. వరల్ కప్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లలో శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కరను దాటేశాడు. సంగక్కర 35 ఇన్నింగ్సలో 1532 పరుగులు చేయగా కోహ్లీ .. 34 ఇన్నింగ్సలోనే 1571 పరుగులు చేశాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ (44 ఇన్నింగ్స్‌లో 2,278 పరు గులు), రికీ పాంటింగ్ (42 ఇన్నింగ్స్‌లో 1,743) మాత్రమే కోహ్లీ కంటే ముందు న్నారు. టీమిండియా సారథి రోహిత్ శర్మ.. 25 ఇన్నింగ్స్‌లోనే 1,420 రన్స్తో సంగక్కర తర్వాతి స్థానంలో ఉన్నాడు. ఈ మ్యాచ్లో అర్ధ సెంచరీ తర్వాత కోహ్లీ భారత్లో వన్డేలు ఆడుతూ ఆరు వేల పరుగులు పూర్తిచేసిన రెండో బ్యాటర్గా నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డు సచిన్ (6,976) పేరిట ఉంది. సఫారీలతో సెంచరీ చేయడం ద్వారా వన్డేలలో అత్యధిక సార్లు 50 ప్లస్ స్కోరు చేసిన ఆటగాళ్లలో కోహ్లీ..సంగక్కరను అధిగమించి సచిన్ తర్వాతి స్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్కు ముందు కోహ్లీ.. 118 సార్లు ఫిఫ్టీ ప్లస్ స్కోరుతో సంగక్కరతో సమానంగా నిలిచాడు. ఈ జాబితాలో సచిన్ (145 సార్లు) అందరికంటే ముందున్నాడు. వన్డేలలో బర్త్ డే రోజు సెంచరీ చేసిన బ్యాటర్లలో కోహ్లీ ఏడోవాడు. ఈ జాబితాలో వినోద్ కాంబ్లీ, సచిన్ టెండూల్కర్, సనత్ జయసూర్య, రాస్ టేలర్, టామ్ లాథమ్, మిచెల్ మార్ష్ కోహ్లీ కంటే ముందున్నారు. వరల్ కప్లో ఆడుతూ బర్త్ డే రోజు సెంచరీ చేసింది మాత్రం రాస్ టేలర్, మిచెల్ మార్ష్, కోహ్లీలు మాత్రమే. అంతర్జాతీయ క్రికెట్లో పరిమిత ఓవర్ల ఫార్మాట్ (50 ఓవర్స్, టీ20లు) 50 సెంచరీలు చేసిన ఏకైక బ్యాటర్ విరాట్ కోహ్లీ. వన్డేలలో 49 సెంచరీలు చేసిన కోహ్లీకి టీ20లలో ఒక సెంచరీ (అఫ్గనిస్తాన్‌పై) ఉంది.

### అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక సెంచరీలు చేసింది వీళ్లే..

సచిన్ టెండూల్కర్ – 100
విరాట్ కోహ్లీ – 79
రికీ పాంటింగ్ – 71
కుమార సంగక్కర – 63
జాక్వస్ కలిస్ – 62

### యాక్టివ్ ప్లేయర్లలో అత్యధిక సెంచరీలు..

విరాట్ కోహ్లీ – 79
జో రూట్ – 46
డేవిడ్ వార్నర్ – 48
స్టీవ్ స్మిత్ – 44
రోహిత్ శర్మ – 45

### భారత్ తరపున అంతర్జాతీయ క్రికెట్లో హయ్యెస్ట్ సెంచరీలు..

సచిన్ టెండూల్కర్ – 100
విరాట్ కోహ్లీ – 79
రాహుల్ ద్రావిడ్ – 48
రోహిత్ శర్మ – 44

# సఫారీల ఎదుట భారీ లక్ష్యాన్ని నిలిపిన భారత్

భారత క్రికెట్ అభిమానులతో పాటు యావత్ ప్రపంచ క్రికెట్ అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న తరుణం ఈడెన్ గార్డెన్స్‌లో సాక్షాత్కారమైంది. పరుగుల యంత్రం, రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ.. భారత బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ వన్డేలలో నెలకొల్పిన 49 సెంచరీల రికార్డును సమం చేశాడు. నేడు 35వ పుట్టినరోజు జరుపుకుంటున్న బర్త్ డే బాయ్ విరాట్ కోహ్లీ సెంచరీ (121 బంతుల్లో 101 నాటౌట్, 10 ఫోర్లు)కి తోడు శ్రేయస్ అయ్యర్ (87 బంతుల్లో 77, 7 ఫోర్లు, 2 సిక్సర్లు), రోహిత్ శర్మ (24 బంతుల్లో 40, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపులతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసింది. కోహ్లీకి వన్డేలలో ఇది 49వ సెంచరీ కాగా మొత్తంగా 79వది. ఈడెన్ గార్డెన్స్లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత్కు మెరుపు ఆరంభం దక్కింది. రోహిత్ – శుభ్మన్ గిల్ (23) లు తొలి వికెట్ కు 5.5 ఓవర్లలోనే 62 పరుగులు జతచేశారు. బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడిన రోహిత్ను రబాడా తాను వేసిన తొలి ఓవర్లోనే ఔట్ చేసి భారత్‌కు తొలి షాకిచ్చాడు. కోహ్లీతో కలిసి కొద్దిసేపు ఆడిన గిల్ను కేశవ్ మహారాజ్ బౌల్ చేశాడు.

### అయ్యర్ – కోహ్లీ షో..

10.3 ఓవర్లలో 93 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్ను కోహ్లీ – అయ్యర్ ఆదుకున్నారు. ఈ ఇద్దరూ కుదురుకునేదాకా కాస్త నెమ్మదిగా ఆడినా క్రీజులో సెట్ అయ్యాక సఫారీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. కోహ్లీ అర్ధ సెంచరీ 67 బంతుల్లో పూర్తి కాగా శ్రేయస్ 64 బంతుల్లో హాఫ్ సెంచరీ కంప్లీట్ చేశాడు. అర్ధ సెంచరీ తర్వత జోరు పెంచిన అయ్యర్.. భారీ షాట్లు ఆడాడు. దీంతో భారత స్కోరు పరుగులెత్తింది. మూడో వికెట్ కు 158 బంతుల్లో 134 పరుగులు జోడించారు.

అయ్యర్ నిష్క్రమించాక వచ్చిన కెఎల్ రాహుల్ (7) మరోసారి విఫలమయ్యాడు. ఆరో స్థానంలో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ 14 బంతుల్లో ఐదు బౌండరీల సాయంతో 22 పరుగులు చేశాడు. కానీ షంసీ వేసిన 46వ ఓవర్లో ఆఖరి బంతికి రివర్స్ స్వీప్ ఆడబోయి వికెట్ కీపర్ డికాక్ అద్భుత క్యాచ్ పట్టడంతో పెవిలియన్ చేరాడు.

### కోహ్లీ సెంచరీ..

70 పరుగుల తర్వాత నెమ్మదించిన కోహ్లీ.. 90లలోకి వచ్చాక.. రబాడా వేసిన 47వ ఓవర్లో ఐదో బంతికి బౌండరీ బాది సెంచరికి చేరువగా వచ్చాడు. షంసీ వేసిన మరుసటి ఓవర్లోనే కోహ్లీ సెంచరీ కోసం వేచి చూసినా ఆ ఓవర్లో విరాట్ రెండు పరుగులే రాబట్టాడు. రబాడా వేసిన 49వ ఓవర్లో మూడో బంతికి సింగిల్ తీసిన కోహ్లీ.. సెంచరీ పూర్తిచేసుకున్నాడు. 49 సెంచరీలు చేయడానికి సచిన్కు 452 ఇన్నింగ్స్ అవసరం కాగా.. 277 ఇన్నింగ్సలోనే కోహ్లీ ఈ ఘనతను అందుకున్నాడు. ఆఖర్లో రవీంద్ర జడేజా (15 బంతుల్లో 29 నాటౌట్ , 3 ఫోర్లు, 1 సిక్సర్) మెరుపులతో భారత్ 326 పరుగులు చేయగలిగింది.



మనం సినిమా manamcinema



# జబర్దస్త్‌కు కొత్త యాంకర్.. రంగంలోకి దిగిన జవాన్ బ్యూటీ

జబర్దస్త్.. బుల్లితెరపై రికార్డు సృష్టించిన కామెడీ షో. ఒకప్పుడు జబర్దస్త్ చూడకుండా పడుకొని కుటుంబం ఉండేది కాదు అంటే అతిశయోక్తి కాదు. జబర్దస్త్ మొదటి యాంకర్ అనసూయ. ఆమె అందచందాలు, నాగబాబు నవ్వు, రోజా పంచ్ లతో జబర్దస్త్ నంబర్ 1 కామెడీ షోగా పేరు తెచ్చుకుంది. ఇక దీనికి కొనసాగింపుగా ఎక్స్ట్రా జబర్దస్త్ వచ్చింది. ఈ రెండు షోస్ బాగా ప్రాచుర్యం తెచ్చుకున్నాయి అంటే ఎక్కువగా యాంకర్ల అందాలే అని చెప్పొచ్చు. జబర్దస్త్‌లో అనసూయ, ఎక్స్ట్రా జబర్దస్త్‌లో రష్మీ తమ అందాలతో అదరగొట్టారు. ఇక ఉన్నాకొద్దీ ఈ షోస్‌లో వల్గారిటీ ఎక్కువ ఉండడంతో జనాలు దీన్ని చూడడం ఆపేశారు. అంతేకాకుండా నాగబాబు, రోజా షో నుంచి వెళ్లిపోవడంతో మరింత రేటింగ్ తగ్గిపోయింది. అనసూయ ఈ వల్గారిటీ వలన జబర్దస్త్ షో నుంచే బయటకు వచ్చేసాను అని చెప్పింది. ఇక అనసూయ బయటకు వచ్చాక ఆ ప్లేస్ ను రీప్లేస్ చేసింది హాట్ బ్యూటీ సౌమ్య రావు. వచ్చీరాని తెలుగులో మాట్లాడుతూ.. అందాల ఆరబోత చేస్తూ.. ఓ మోస్తరుగా ఎంటర్ టైన్ చేస్తూ వచ్చింది. అయితే ఏమైందో ఏమో కానీ.. సౌమ్య జబర్దస్త్ నుంచి తప్పుకుందని సమాచారం. ఇక ఆ ప్లేస్‌లోకి సిరి హన్మంత్ ఎంటర్ అయ్యింది. జవాన్ సినిమాతో ఒక్కసారిగా పాపులారిటీ తెచ్చుకున్న ఈ భామ.. ఈ వారం జబర్దస్త్‌లో ఎంట్రీ ఇచ్చినట్లు చూపించారు. అయితే సడెన్ గా ఈ యాంకర్ మార్పు ఏంటీ అనేది జనాలకు అంతుపట్టలేదు. ఇక సౌమ్యకు ఏమైంది.. ? ఎందుకు ఆమె జబర్దస్త్ నుంచి తప్పుకుంది.. ? తప్పకుందా..? తప్పించారా ..? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. మరి సిరి ఎలా ఈ షోను రన్ చేస్తుందో చూడాలి.

# తంగలాన్.. శివపుత్రుడు మ్యాజిక్ రిపీట్ కానుందా ?




విక్రమ్ ప్రధాన పాత్రలో దర్శకుడు బాలా తెరకెక్కించిన తమిళ సినిమా 'పితామగన్'. 2003లో విడుదలైన ఈ చిత్రం తమిళనాట సంచలనం సృష్టించింది. తెలుగులో 'శివపుత్రుడు' పేరుతో విడుదలై ఘన విజయం అందుకుంది. ఈ చిత్రంలో విక్రమ్ పాత్రకు అరుదైన గుర్తింపు వచ్చింది. మాటలు లేకుండా కేవలం హావభావాలతో భావోద్వేగాలని అద్భుతంగా పడించారు. ఇప్పుడు మరోసారి అలాంటి మ్యాజిక్‌ని రిపీట్ చేయనున్నారని అనిపిస్తోంది. విక్రమ్ ప్రధాన పాత్ర పోషిస్తున్న చిత్రం 'తంగలాన్'. పా రంజిత్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ చిత్రంలో విక్రమ్ పాత్రకు మాటలు లేవు. ఈ విషయాన్ని స్వయంగా విక్రమ్ వెల్లడించారు. 'శివ పుత్రుడు', 'నాన్న', 'అపరిచితుడు'.. ఇలాంటి చిత్రాల్లాగే 'తంగలాన్' కూడా ఓ విభిన్న కథతో మీ ముందుకొస్తోంది. ఈ సినిమాలో నాకు డైలాగులు లేవు. 'శివపుత్రుడు' తరహాలో ఉంటుంది'' అని చెప్పుకొచ్చారు విక్రమ్. మాటలు లేకుండా శివపుత్రుడుతో సంచలనం సృష్టించారు విక్రమ్. ఇప్పుడా మ్యాజిక్ తంగలాన్ లో రిపీట్ అవుతుందో లేదో చూడాలి. జనవరి 26న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మలైకోట్టై వాలిబన్ రిలీజయ్యేది అప్పుడే.. మోహన్ లాల్ నయా స్టిల్ వైరల్



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులకు ఊపిరాడకుండా చేస్తున్నాడు మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్. ఈ స్టార్ హీరో టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం మలైకోట్టై వాలిబన్. లిజో జోష్ పెల్లిస్సెరీ దర్శకత్వం వహిస్తున్నాడు. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ప్రీ లుక్, ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని 2024 జనవరి 25న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు మోహన్ లాల్. వాలిబన్ నయా లుక్‌తో రిలీజ్ చేసిన తాజా అప్డేట్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మలైకోట్టై వాలిబన్ షూటింగ్ను మోహన్ లాల్ టీం ఈ ఏడాది జూన్లో షూటింగ్ పూర్తి చేసింది. మోహన్ లాల్ అండ్ డైరెక్టర్ టీం షూటింగుకు ప్యాకప్ చెబుతున్న ఫొటోలు ఇప్పటికే నెట్టింట్లో హల్ చల్ చేస్తున్నాయి. ఈ మూవీలో హరీష్ పేరడి కీ రోల్ పోషిస్తున్నాడు. మలైకోట్టై వాలిబన్‌లో బాలీవుడ్ యాక్టర్లు విద్యుత్ జమ్వాల్, రాధికా ఆప్టే, సోనాలీ కులకర్ణి, డానిష్ సేత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని మ్యాక్స్ ల్యాబ్స్–సెంచురీ ఫిలిమ్స్ బ్యానర్లపై జాన్–మేరీ క్రియేటివ్ తెరకెక్కిస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.